## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:295 | మంగళవారం ,మే 27 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

## మనకు హాని కలిగించే చర్యల తోనో సరి





» భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
» పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
» గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు


**గాంధీనగర్,మే26:**
భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశించుకొని ముందుకెళ్తోందని చెప్పారు.

2లో..

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కేసీఆర్ అన్నారు

## 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

» మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
» డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మే26:**
కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం..

వివరాలు 2 లో..



# రైతుల ఆదాయం పెంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యం : చంద్రబాబు

కుప్పం: కుప్పంలో పారిశ్రామిక యూనిట్లను స్థాపించడానికి కంపెనీలకు భూమి కేటాయించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. కుప్పంలో శ్రీజ మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, మదర్ డెయిరీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. స్వర్ణాంధ్ర దార్శనికతకు అనుగుణంగా, జీరో పేదరికాన్ని సాధించడానికి పెట్టుబడి ప్రణాళికలపై చర్చించామని చంద్రబాబు వెల్లడించారు. శ్రీజ మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ పశుగ్రాస ప్రాసెసింగ్ యూనిట్‌ను.. మదర్ డెయిరీ పండ్ల గుజ్జు ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. రైతుల ఆదాయం పెంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యమని సీఎం వెల్లడించారు.



# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

» అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు
» సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క బేటీ

**హైదరాబాద్,మే26:**
ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది.

మిగతాది 2లో

# కులగణన ముమ్మాటికీ రాహూల్ విజయం

» ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం
» మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**న్యూఢిల్లీ,మే26**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది..



## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

» ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం
» గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
» కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్

2లో

## కొత్త రేషన్ కార్డులకు మోక్షం

» ఆన్‌లైన్ దరఖాస్తులపై విచారణ
» దశల వారీగా మంజూరు షురూ



2లో

# సంపాదకీయం

## కథకు దక్కిన గౌరవం

కన్నడ రచయిత్రి బాను ముష్తాక్ తన 'హార్ట్ ల్యాంప్'(హృదయ దీపం) కథాసంపుటికిగానూ 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్' గెలుచుకోవడం చాలా విధాలుగా ప్రత్యేకమైనది. ఇది కర్ణాటకకే కాదు, దక్షిణ భారతదేశానికే దక్కిన తొలి గౌరవం. బుకర్ చరిత్రలో ఒక కథల సంపుటికి ఈ పురస్కారం దక్కడం ఇదే ప్రథమం. ఇది గెలుచుకున్న అత్యంత ఎక్కువ వయసువాళ్లలో(77) ఆమె ఒకరు (ఫిలిప్ రాత్‌కు ఇచ్చినప్పుడు 78 ఏళ్ళు). ఆంగ్లంలో రాసిన పుస్తకాలకు ఇచ్చే 'బుకర్ ప్రైజ్'ను కొంతమంది భారతీయ, భారత సంతతి రచయితలు ఇంతకుముందు గెలుచుకున్నారుబీ వాటి గొప్పతనం వాటిదే! కానీ ఆంగ్లంలో రాయనక్కర్లేకుండా తమకు చేరువైన భాషలో రాస్తూనే అంతర్జాతీయ ఖ్యాతి పొందవచ్చని ఈ గౌరవం చెబుతోంది. భిన్న భారతీయ భాషల్లో వస్తున్న శ్రేష్ఠమైన సాహిత్యాన్ని ఆంగ్ల ప్రపంచపు గుమ్మంలోకి ప్రవేశపెట్టే చొరవ చూపేలా ఈ విజయం ప్రచురణకర్తలకు ప్రేరణనిస్తోంది. గట్టిగా ఆంగ్ల భాష తలుపు కొట్టగలిగితే, ఇతర భాషల కిటికీలు వాటికవే తెరుచుకుంటాయి. రచయిత్రి, పాత్రికేయురాలు, సామాజిక కార్యకర్త, న్యాయవాది అయిన బాను ముష్తాక్ ఆరు కథా సంపుటాలు, ఒక వ్యాసాల సంకలనం, ఒక కవిత్వ సంపుటి, ఒక నవల వెలువరించారు. పురుషాధిపత్య సమాజంలో ముస్లిం మహిళల జీవన వ్యథలను ఆమె చిత్రించారు. ఆమె పాత్రలు కన్నడ, దక్కనీ ఉర్దూ, అరబిక్ మాట్లాడుతాయి. 1990%-%2023 మధ్యకాలంలో ఆమె రాసిన 50కి పైగా కథల్లోంచి 12 కథలను కూర్చడంతోపాటు, వాటిని ఆంగ్లంలోకి అనువదించిన దీపా భాస్తి ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్ గెలుచుకున్న తొలి భారతీయ అనువాదకురాలు అయ్యారు. "మహిళ రాసి, మహిళ సంపాదకత్వం వహించి, మహిళ అనువదించిన పుస్తకం హార్ట్ ల్యాంప్" అన్నారు బెంగాలీ అనువాదకుడు అరుణవ సిన్హా. ఈ పురస్కారాన్ని 2022లో తొలిసారిగా ఇండియా నుండి హిందీ రచయిత్రి గీతాంజలిశ్రీ గెలుచుకోవడానికి కారణమైన అనువాదకురాలు డైసీ రాక్‌వెల్ ఒక అమెరికన్ అని తెలిసిందే! అవార్డు కింద నగదుగా ఇచ్చే యాభై వేల పౌండ్లను నియమాల మేరకు బాను, దీపా సమానంగా పంచుకుంటారు. భారతీయ భాషల్లోని మంచి సాహిత్యాన్ని మరో దరికి చేర్చాలన్న అనువాదకుల పూనికకు ఇది గట్టి ప్రోత్సాహం కాగలదు. 1970%-%80ల్లో కర్ణాటకలో మొదలైన బండాయ సాహిత్యోద్యమం దళితులు, ముస్లింలు తమ కథలను తామే రాసుకునే ప్రేరణనిచ్చింది. మంచి ముస్లిం బాలికలు ఉర్దూలో ఖురాన్ చదవగలిగితే చాలు అనే సామాజిక వాతావరణంలో తొలుత ఉర్దూలో చదవడం ప్రారంభించి, తండ్రి (ఎస్.ఎ.రహమాన్, హెల్త్ ఇన్‌స్పెక్టర్) ప్రోద్బలంతో కన్నడ మాధ్యమంలోకి మారిన బాను ఆ భాషనే తన రచనా వాహికగా ఎంచుకున్నారు. "నాకు అక్షరాలు వచ్చినప్పటి నుంచీ రాయడం మొదలుపెట్టాను" అంటారామె. రష్యన్ రచయిత ఫ్యోదర్ దోస్తోవ్‌స్కీ, కన్నడ రచయిత దేవనూర్ మహదేవను అభిమానించే ఆమె 'నాను అపరాధియే?' పేరుతో తొలి కథ రాశారు. తన స్నేహితురాళ్లు చిన్ననాటనే పెళ్లిళ్లు చేసుకుని జీవితంలో నిలిచిపోతున్నా ఆమె ఆగకుండా పైచదువులకు వెళ్లారు. సినిమాకు వెళ్లడం మీద ఒక ముస్లిం యువతిని అడ్డుకున్న ఉదంతం గురించి ఆమె రాసిన తొలి వ్యాసం చర్చనీయాంశం కావడంతో పాటు ఆమెను 'లంకేశ్ పత్రికే' జర్నలిస్టుగా మార్చింది. 26 ఏళ్ల వయసులో ప్రేమ వివాహం చేసుకున్నప్పటికీ, వివాహానంతరం బురఖా ధరించాలనీ, ఇంటి పనులకే పరిమితం కావాలనీ అత్తవారింటి నుంచి ఒత్తిడి వచ్చింది. చేస్తున్న హైస్కూల్ టీచర్ ఉద్యోగం మానాల్సి వచ్చింది. ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి కలిగాక ఒక దశలో నిరాశా నిస్పృహలతో వైట్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకోబోయారు. మూడేళ్ల పాపను ఆమె కాళ్ల దగ్గర పెట్టి, అలా చేయొద్దంటూ ఆమె భర్త ముష్తాక్ మొహియుద్దీన్ ఆమెను హత్తుకున్నారు. అప్పట్నించీ ఆమెకు అన్నింటా అండగా నిలిచారు. స్త్రీల వేదన, నిస్సహాయత తన మీద లోతైన ప్రభావం చూపి, రాయక తప్పని స్థితిని కల్పించాయంటారు బాను. "నువ్వు ఈ ప్రపంచాన్ని మళ్లీ నిర్మించదలిస్తే, మగవాళ్లనూ ఆడవాళ్లనూ సృష్టించదలిస్తే అనుభవం లేని కుమ్మరిగా ఉండకు. ప్రభూ! ఈ భూమ్మీదకు ఒక్కసారి ఆడదానిగా రా!" అని అడుగుతుంది 'ఓ దేవుడా! ఒక్కసారి ఆడదానిగా ఉండు' కథ. "మతం, సమాజం, రాజకీయాలు స్త్రీల నుంచి ప్రశ్నించకూడని విధేయతను డిమాండ్ చేస్తాయి. ఈ క్రమంలో అమానవీయ క్రూరత్వాన్ని మోపుతాయి" అంటారామె. మసీదుల్లో స్త్రీలకు ప్రార్థించే హక్కు ఉండాలంటారు ఈ 'ఫైర్‌బ్రాండ్'. సొంత సమాజం మీద ఉమ్మివేయడం ద్వారా బయట జేజేలు కొట్టించుకుంటోందన్న నిందలు మోశారు. ఒక దశలో ఆమె మీద కత్తిదాడి యత్నం జరిగింది. అయితే దాడి చేసిన వ్యక్తిని ఆమె క్షమించారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యురాలిగా రెండుసార్లు ఎన్నికయ్యారు. 'మన ముక్కులు కోపిస్తుంది' అని ఆమె తండ్రితో ఆమె కుటుంబ సభ్యులు సరదాగా అనేవాళ్లట. బదులుగా ఇప్పుడు అందరిలోనూ వాళ్లంతా ముఖాలు ఎత్తి నిలబడేలా చేయగలిగారు. ఇంతటి ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకోవడాన్ని 'ఒక్క ఆకాశాన్ని వెయ్యి మిణుగురులు వెలిగించినట్టుగా' ఆమె అనుభూతి చెందారు. 'ప్రతీ గొంతుకనూ వినే, ప్రతీ కథకూ మన్నన దక్కే, ప్రతీ మనిషీ మరొకరికి చెందే ప్రపంచాన్ని సృష్టించాలి' అని తన పురస్కార అంగీకారోపన్యాసంలో కోరారు. అదే నిజమైతే, మిణుగురులు ఆకాశాన్ని వెలిగించే అనుభూతి ప్రతి ఒక్కరికీ సాక్షాత్కరిస్తుంది.

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

మొదటిపేజీ తరువాయి

2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు. అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

## ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

మొదటిపేజీ తరువాయి

కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు-గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

## కొత్త రేషన్ కార్డులకు మోక్షం

మొదటిపేజీ తరువాయి

పౌరసరఫరాల శాఖ ఇప్పటికే విచారణ పూర్తి చేసి కొందరికి కార్డులు మంజూరు చేయగా.. మరికొందరికి తిరస్కరించింది. ఇంకొన్ని దరఖాస్తులపై విచారణ కొనసాగుతోంది. ఈ నెల 24వ తేదీ వరకు మంజూరైన కొత్త కార్డులకు రేషన్ కోటా కేటాయించింది. దశలవారీగా విచారణ చేస్తూ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు పౌరసరఫరాల అధికారులు చెబుతున్నారు.

**భారీగా దరఖాస్తులు..**

గ్రేటర్ పర్యిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో సుమారు రెండు లక్షల కుటుంబాల వరకు కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పదేళ్లలో పెద్దగా రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో కొత్త కార్డుల కోసం తాకిడి పెరిగినట్లయింది.

**పెళ్లి చేసుకొని అత్తగారింటికి వచ్చిన**

కోడళ్లు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. ఇలాంటి వారంతా ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం సమగ్ర సర్వే ద్వారా గ్రేటర్‌లో మొత్తం 22 లక్షల కుటుంబాల వివరాలు సేకరించి, నమోదు చేసినట్లు అంచనా. మెజారిటీ దరఖాస్తుల్లో తమకు రేషన్‌కార్డు లేదని, కొత్త రేషన్ కార్డు కావాలని జనం కోరారు. అవన్నీ పరిశీలించిన తర్వాత అర్హుల లెక్క 83,285గా తేలింది. ఎన్నికల కోడ్ ఇతరత్రా కారణాలతో అది పెండింగ్‌లో పడిపోయింది. గత నెలలో ఆన్‌లైన్ ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానించడంతో పేద కుటుంబాలు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నాయి. వాటిపై విచారణ నిర్వహిస్తూ కొత్త కార్డులు మంజూరు చేస్తోంది.

## అందాల పోటీలకు 200 కోట్లు

## రైతన్నలకు మాత్రం మొండిచేయి

జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు- పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

మొదటిపేజీ తరువాయి

ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు- పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## తెలంగాణలో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్!

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే కేసీ వేణుగోపాల్‌తో రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీ ఉండగా.. ఐదుగురిని భర్తీ చేస్తారని సమాచారం. రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి పేర్లు పరిశీలనలో ఉండగా.. బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఎస్సీ కోటాలో వివేక్ పేర్లు వినిపిస్తున్నాయి. ఎస్టీ కోటాలో రామచంద్రనాయక్, బాలు నాయక్ పేర్లు పరిశీలనలో ఉండగా.. ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్ సాగర్ రావు రేసులో ఉన్నారు. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. ఈ అంశంపై రాహుల్‌తో కేసీ వేణుగోపాల్ సుదీర్ఘంగా చర్చించారన్నారు. కేబినెట్ విస్తరణపై మా అభిప్రాయాలు ఇప్పటికే చెప్పాం. రేపో, మాపో టీపీసీసీ కార్యవర్గం ప్రకటన కూడా ఉంటుందని ఆయన తెలిపారు. పీసీసీ కార్యవర్గ ఏర్పాటు, జై భీమ్ జై సంవిధాన తదితర అంశాలపై చర్చించానని మహేష్ గౌడ్ తెలిపారు. ఢిల్లీలో రాహుల్ గాంధీతో కేసీ వేణుగోపాల్, మహేష్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. మర్యాద పూర్వకంగా కుటుంబ సమేతంగా రాహుల్ గాంధీని కలిసానని.. తెలంగాణ రాష్ట్ర అంశాలను రాహుల్ గాంధీకి వివరించానని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వీలైనంత త్వరగా క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేయాలని రాహుల్ గాంధీని కోరా.. త్వరగా చేస్తామని చెప్పారు. ఇవాళ, రేపటిలోగా పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఇప్పటికే ఒకటి రెండు, సార్లు మా అభిప్రాయాలను అధిష్టానానికి తెలిపాం. తెలంగాణ క్యాబినెట్‌లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని అధిష్టానాన్ని కోరాం" అని మహేష్ గౌడ్ వెల్లడించారు.

## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

మొదటిపేజీ తరువాయి

ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

మొదటిపేజీ తరువాయి

అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయుంపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# 42 శాతం వాటా పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**● బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 26**



రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అసెంబ్లీలో ఆమోదం పొందిన స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని ఆ తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజు హుజూరాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో ఏవో కి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చిలుక మారి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సగభాగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధి కోసం ప్రభుత్వాలు పని చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలైన స్థానిక సంస్థల్లో 42% వాటా, ముత్య సివిల్ కాంట్రాక్టులు మెయింటినెన్స్ కాంట్రాక్టుల్లో 42% వాటా, ప్రతి సంవత్సరం 20వేల కోట్ల బడ్జెట్, ఎంబీసీ మంత్రిత్వ శాఖ, పరిపూర్ణమైన రియంబర్స్మెంట్, తెలంగాణ ఫిషరీస్ బోర్డ్, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సబ్ ప్లాన్, మండలానికి ఒక గురుకుల పాఠశాల, ప్రతి జిల్లాకు డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రంలో వృత్తి బజార్లు ఇస్తామని హామీ ఇచ్చారని వెంటనే వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో 42% వాటా పెంచాలని, ఈ రాష్ట్రంలో కులగనన చేయాలని అనేక పోరాటాలు చేశామని బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆమరణ నిరాహార దీక్ష చేశారని ఈ పోరాటాల ఫలితంగా అసెంబ్లీలో బిల్లులను తీర్మానం చేశారని వెంటనే వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు, I. కోర్టు సీలింగ్ను చాకుగా చూపుతు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అమలు చేసే అధికారం ఉన్న తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని కానీ వారు ఎన్నికల హామీలో కుల గణన ఆధారంగా, కమిషన్ రిపోర్ట్ ఆధారంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారని కానీ నేడు 9వ షెడ్యూల్లో పెట్టాలని దాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామని హెచ్చరించారు. శాంతియుత పద్ధతిలో నేడు అధికారికి వినతి పత్రాన్ని ఇచ్చి తద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నామని సోమవారం రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో, ఎంపీడీవో, కలెక్టర్ ఆఫీసులలో బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకురాలు బింకి రాణి,కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి మల్లేష్ గౌడ్, హుజురాబాద్ మండల ఉపాధ్యక్షుడు ముప్పుకోటి రజక తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహశీల్దార్ కి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి జిల్లా నాయకులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.26)**
**జనసముద్రం న్యూస్**



బీబీనగర్ కు నూతనంగా వచ్చిన తహశీల్దార్ పి.శ్యామ్ సుందర్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియ చేసిన బిజెపి జిల్లా నాయకులు సురకంటి జంగారెడ్డి మరియు అముదాల రాజేందర్ గౌడ్,బీరప్ప.

# పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం అభినందనీయం

**జనసముద్రం.ప్రతినిధి పి శ్రీనివాస్.**



నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం అభినందనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. సోమవారం తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ సమీపంలో పేద ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించే జామియా ఇస్లామియా దారుల్ ఉలూమ్ కైసర్ ఉర్దూ పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో ఖరీదు అవుతున్న విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చిన పాఠశాల ప్రిన్సిపల్ మౌలానా అబ్దుల్ కరీం షా ఖాద్రి ని ఆయన అభినందిస్తూ స్వచ్ఛంద సంస్థలు పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నాయకులు నరసింహ, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రోజు కూలీ 600 రూపాయల కోసం,200 రోజుల పని దినాల కోసం కలెక్టరేట్ వద్ద ధర్నాకు వందలాదిగా తరలిరండి

**● తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ**

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.26)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**




జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని,సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈ నెల 30న కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు వందలాదిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు తరలి రావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున మండల పరిధిలోని మందోల్లగూడెం,దర్మోజిగూడెం గ్రామాలలోని ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు వారం వారం డబ్బులు చెల్లించకపోతే తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు.పేరుకు ప్రభుత్వము రోజు కూలీ 307 రూపాయలు నిర్ణయించిన 150 నుండి 230 రూపాయలు దాటడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా కొలతలతో సంబంధం లేకుండా నిర్ణయించిన రేటు కాకుండా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 6 కోట్ల పని దినాలు అవసరము ఉంటే మోడీ ప్రభుత్వం 3 కోట్ల పని దినాలు మంజూరు చేస్తే మరి మిగతా రోజులు కార్మికులు ఏమి పని చేయాలని నర్సింహ ప్రశ్నించారు.ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వము సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామాలతో పాటు పట్టణాలలో కూడా అమలు చేయాలని కోరారు.ఉపాధి హామీలు ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను,ఫీల్డ్ అసిస్టెంట్లను భర్తీ చేయాలని,ఫీల్డ్ అసిస్టెంట్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వానికి సూచించారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు మాట్లాడుతూ పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంట్, పని ప్రదేశంలో గాయపడితే చికిత్స అందించడానికి మెడికల్ కిట్టు తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి వారికి పని కల్పించాలని,నూతన జాబులు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రమాదంలో గాయపడితే రోజు కూలీ కట్టి ఇవ్వాలని, చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,వాచర్నును,మెట్లను గుర్తించి అర్హత కలిగిన వారందరికీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇవ్వాలని వీటి సాధన కోసం ఈనెల 30న నిర్వహిస్తున్న కలెక్టరేట్ ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య,జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు యాట ముత్యాలు, జంగం అంజయ్య, పెంటారెడ్డి, సిఐటియు నాయకులు కొంతం శ్రీనివాస్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ చెనబోయిన జ్యోతి, ఉపాధి హామీ కార్మికులు యాదిరెడ్డి, అంజయ్య, పగిళ్ల అనుజ ,నీళ్ల కావ్య, యాట బక్కయ్య, గంట సప్న, నీళ్ల రేణుక, కవిత, సప్పిడి రాములమ్మ, అంజమ్మ, బుచ్చమ్మ, జంగమ్మ, జ్యోతి, సప్పిడి కృష్ణారెడ్డి, యాట ఎట్టయ్య, నీళ్ల యాదగిరి, జే శ్రీలత,వై పద్మ, అనిత, నిర్మల, శంకరమ్మ, అనసూయ, మంగ, బుచ్చమ్మ, సునీత, అమృత, పద్మ, ఇంద్ర, లావణ్య, శైలజ, జయమ్మ వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ నగదును అందజేసిన శీలం అక్కిరెడ్డి

**జనసముద్రం న్యూస్,ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:**



ఎర్రుపాలెం మండల పరిధిలోని పెద్ద గోపురం సొసైటీ నందు సభ్యత్వం ఉండి చనిపోయిన రైతు కు గ్రూప్ ఇన్సూరెన్స్ కింద బనిగండ్లపాడు గ్రామానికి చెందిన బుద్ద%శీ%సీతా మహాలక్ష్మి, ఇటీవల కాలంలో అనారోగ్య కారణాల వల్ల ఆమె మరణించారు. ఈ నేపథ్యంలో ఆమె భర్త బుద్దం శ్రీనివాసరావు,కి 50వేల రూపాయలు నగదును సోమవారం నాడు సొసైటీ చైర్మన్ శీ లం అక్కిరెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా అక్కిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ఇన్సూరెన్స్ పాలసీల వల్ల పేద మధ్య తరగతి రైతుల కుటుంబాలకు కొంతైనా ఆర్థిక చేయూత అందుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం బ్యాంకు సూపర్వైజర్ సుధాకర్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



**● జన్నారం డిప్యూటీ తాసిల్దార్ కు జన్నారం మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో వినతి**

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే 26**

జన్నారం మండలం బిసి సంఘం తరపున సోమవారం రోజున మండల బిసి నాయకులు అందరూ కలిసి ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తహశీల్దార్ రాం మోహన్ కి వినతి పత్రం అందజేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా తెలంగాణ రాష్ట్రంలో చట్ట సభల్లో విద్యా ఉద్యోగాల్లో ప్రమోషన్లలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం లో పేర్కొన్నారు. ఈ వినతి పత్రమును కార్యక్రమంలో బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య జన్నారం మండల అధ్యక్షుడు గూడ అశోక్ బాదంపెల్లి మాజీ సర్పంచ్ కాశెట్టి లక్ష్మణ్ ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న చీర్ల రమేష్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తడిసినా ధాన్యాన్ని వెంటేనే కోనుగోలు చేయాలని బిజెపి డిమాండ్.

**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్:**



ఆమనగల్లు మున్సిపాలిటీ లో ధాన్యం కొనుగోలు చేయాలనీ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు ధర్నా,దీక్షకు దిగిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మరియు బిజెపి పార్టీ నాయకులు రైతులు ఆమనగల్ మున్సిపాలిటీ లో జంగారెడ్డి పల్లి,మేడిగడ్డ,చింతలపల్లి, సంకటోనిపల్లి, ముర్తోజపల్లి, సాకిబండతాండ, విటాయిపల్లి రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ అమంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలు ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేసిన రైతులు అనంతరం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి మార్కెట్ యార్డులో బైఠాయించి రైతులతో పాటు నిరసన వ్యక్తం చేసిన రైతులు వెంటనే ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని కోరుతూ.. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి . మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగల్లు చేసి రైతులకు న్యాయం చేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించడం జరిగింది . రైతులపై రాజకీయ కక్షతో ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఇతర మండలంలో ఉన్న రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం రైతుల పైన కక్ష సాధింపు చర్యని జర్నల్ ఎన్నికల్లో ఓటు వేయలేదని కక్షతోనే రైతుల పైన కక్షగట్టి ధాన్యం కొనుగోలు చేయకుండా ధాన్యం మొలకెత్తడం జరిగింది కనుక రైతులకు న్యాయం చేయని యెడల భారీ ఎత్తున రైతుల పక్షాన ఏ ఉద్యమానికైనా సిద్ధంగా ఉండి రైతుల పక్షాన్ని పోరాడుతామని ప్రభుత్వ అధికారుల మొండి వైఖరి విడనాడి రైతుల పక్షాన్ని ఉండాలని అధికారులను ఒక్క ప్రకటన ప్రకటనలో హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమనగల్ మాజీ జెడ్పిటిసి కండే హరి ప్రసాద్, మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ రాంపాల్ నాయక్, దుర్గయ్య ఆమనగల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, మేడిశెట్టి శ్రీధర్, భాషా భాయ్, శ్రీకాంత్ సింగ్, ఝాన్సీ శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**● జన్నారం డిప్యూటీ తాసిల్దార్ కు జన్నారం మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో వినతి**

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే 26**



జన్నారం మండలం బిసి సంఘం తరపున సోమవారం రోజున మండల బిసి నాయకులు అందరూ కలిసి ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తహశీల్దార్ రాం మోహన్ కి వినతి పత్రం అందజేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా తెలంగాణ రాష్ట్రంలో చట్ట సభల్లో విద్యా ఉద్యోగాల్లో ప్రమోషన్లలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం లో పేర్కొన్నారు. ఈ వినతి పత్రమును కార్యక్రమంలో బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య జన్నారం మండల అధ్యక్షుడు గూడ అశోక్ బాదంపెల్లి మాజీ సర్పంచ్ కాశెట్టి లక్ష్మణ్ ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న చీర్ల రమేష్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గాన కోకిల బెల్లీ లలిత వర్ధంతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.26)**
**జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ మలి దశ ఉద్యమ గాన కోకిల బెల్లి లలిత 26వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి జిల్లా గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 26వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ అయిన రాజారాం యాదవ్,అఖిలభారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ పాల్గొన్నారు.రాజారాం యాదవ్ మాట్లాడుతూ బెల్లీ లలిత గాన కోకిల మలి దశ ఉద్యమంలో తన ఆటపాటలతో తెలంగాణ భావజాలాన్ని ఊరరా ప్రజల్ని చైతన్యపరిచారు.తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసి ప్రాణాలు అర్పించారు.గాన కోకిల బెల్లి లలిత అన్నారు.అదేవిధంగా బెల్లి లలిత విగ్రహం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కూనపురి కవిత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,గుదే శ్రీశైలం కురుమ బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు,మంగ అశోక్ కురుమ మాజీ కోఆప్షన్ నెంబర్,పర్వతం శ్రీశైలం యాదవ్ గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల ఉపాధ్యక్షులు, పేరబోయిన లక్ష్మీనారాయణ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి, హుస్సేన్ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ కోశాధికారి, సోమ నరసింహ కురుమ,సోమ మహేష్ కురుమ,వంగాల కృష్ణ ప్రసాద్,మద్దూరి జంగయ్య మాజీ ఉపసర్పంచ్, రాములు గౌడ్, దేవరకొండ శ్రీనివాస్ ,శ్రీకాంత్ గౌడ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 26

మహబూబాబాద్ జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశ నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన ( 122 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు రవాణా తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై సమీక్ష నిర్వహించారు, ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఏఓ విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈసిఓ నేచురల్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన మహాదేవపూర్ గ్రామస్తులు



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.26) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలో గల ఈసిఓ నేచురల్ పరిశ్రమ నుండి వచ్చు విపరీతమైన దుర్వాసన వలన జనాలు విషవాయువును పీల్చి అనారోగ్యానికి గురవుతున్నారని దేవాలయానికి వచ్చు భక్తులు మరియు గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవాడపు శివారెడ్డి దేవాలయ చైర్మన్, దేవాలయ మాజీ చైర్మన్ దండెం ప్రభాకర్, నాయకులు దండెం రాములు, ఎలిమినేటి స్వామి రెడ్డి, బాధిని ఆంజనేయులు, మూలస్వామి, చెవుల పద్మా రెడ్డి, చెవుల నరేందర్ రెడ్డి, చెవుల కర్ణాకర్ రెడ్డి, ఆకుల అఖిల్ మరియు మునిగల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకొనున్న సందర్భంగా

- ఈనెల 31 న వరంగల్ లో భారీ సన్మాన సభను జయప్రదం చేయండి,
- ఎం.ఎస్.పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వై కే. విశ్వనాథ్
- ఎం ఎస్ పి జాతీయ నాయకులు జిల్లా ఇన్చార్జి, గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 26

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక మంద కొమురమ్మ నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మరియు అనుభంద సంఘాల జిల్లా కమిటీ సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వైకే. విశ్వనాథ్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా సుధీర్ఘ పోరాటం చేసి, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ లకు అనేక సేవలు అందించినందుకు దేశమే గుర్తించి పద్మశ్రీ పురస్కారం రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోనున్నారు, అవార్డును అందుకుని మంద కృష్ణ మాదిగ పుట్టిన గడ్డ ఓరుగల్లు కనుక ఈనెల 31 న తొలిసారిగా ఓరుగల్లు గడ్డపై అడుగు పెడుతున్న సందర్భంగా వేలాది కార్లతో భారీ ఊరేగింపు చేయాలన్నారు, అలాగే భారీ సన్మాన సభ కు జిల్లాలో ఉన్న అన్ని మండలం, గ్రామాల నుండి వాహనాలు తరలి రావాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో ఎం ఎస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, వీ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి, ఉపాధ్యక్షులు చల గోల వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధికార ప్రతినిధి ఇనుగుర్తి మణెమ్మ ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు శేషం కిరణ్ కుమార్. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, వివిధ సంఘాల జిల్లా నాయకులు జెర్రిపోతుల నారాయణ, బుడిగే శ్రీరాములు, మొలుగురి కుమార్, ఈదురు సైదులు, గుగ్గిళ్ళ నవీన్, గుర్రం ప్రభాకర్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మెంతిని సురేష్, మల్లెపాక మధు, తదితరులు పాల్గొన్నారు,

## ఐక్య ఉద్యమాల ద్వారా నే అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కారం

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహా రావు



గోవింద్రాల బంజర లో జరిగిన అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల ప్రాజెక్టు స్థాయి శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు

కామేపల్లి మండలం జనసముద్రం మే 26:

దేశంలో ఐసీడియస్ పరిరక్షణ ద్వారా మతా శిశు సంక్షేమం గా ఉండాలి అంటే కేంద్రాలలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ భద్రత తో ఉండాలని హక్కులు కోసం ఐక్య ఉద్యమలు ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహా రావు అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ స్థాయి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ కార్యకర్తల శిక్షణా తరగతులు మండలంలోని గోవింద్రాల బంజర లో సోమవారం జరిగాయి. ఈ శిక్షణా తరగతులు లో పాల్గొన్న సింగు నర్సింహా రావు మాట్లాడుతూ 1975 లో దేశంలో ఐసీడియస్ ను ఏర్పాటు చేసి మాతా, శిషు సంరక్షంగా ఉండాలని దేశంలో పుట్టిన ప్రతి బిడ్డా ఆరోగ్యం గా ఉండాలని గర్భిణీ శిశు మరణాలు లేని దేశం గా అభివృద్ధి కావాలి అనే సంకల్పం తో కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్, హెల్పేర్ కృషి ఫలితంగా మరణాలు శాతం తగ్గింది అని అన్నారు. 50ఏళ్ళు గా అంగన్వాడీ టీచర్స్ గా వర్కర్స్ పని చేస్తున్న గౌరవ వేతనం పేరుతో చాలి చాలని వేతనం తో శ్రమ దోపిడీ చేస్తున్నారు అని ఆరోపించారు. ఎన్నో రకాల అదనపు పనులు టీచర్స్ పై మోపుతున్నారని ఆన్ లైన్ పేరుతో 24 గంటలు పని మోపుతున్నారని తక్షణమే అదనపు పనులు రద్దు చెయ్యాలని అన్నారు. ఈ తరగతులు లో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ మాట్లాడుతు అంగన్వాడీ టీచర్లను హెల్పర్ లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని బేసిక్ పే వేతనాలు అందించాలని పి ఎఫ్, గ్రాడ్యూటీ, ఆరోగ్య బీమా, ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కార్యదర్శి సి హెచ్ సీతామహాలక్ష్మి, ఝాన్సీ, ఆదిలక్ష్మి, మరియమ్మ, లక్ష్మి, ఉషా, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.26) జనసముద్రం న్యూస్ భువనగిరి:-

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 30న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. సోమవారం రోజున భువనగిరి మండల పరిధిలోని నందనం, అనాజిపురం గ్రామాల్లోని ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించిన అనంతరం కార్మికులను ఉద్దేశించి అంజయ్య మాట్లాడుతూ 2005లో అనేకమంది వ్యవసాయ కార్మికులు వామపక్ష పార్టీ ప్రజా సంఘాల పోరాట ఫలితంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టము ఏర్పడితే నేటి బిజెపి మోడీ ప్రభుత్వం చట్టాన్ని ఎత్తివేయాలను కుంట చేస్తుందని ఈ కుట్రలను కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 100 రోజుల నుండి 200 రోజుల వరకు పని దినాలను కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశంలో నీడ కోసం టెంటు, తాగడానికి నీళు ,,మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, దరఖాస్తు చేసుకున్న వారికి జాబ్ కార్డుతో పాటు పని చూపించాలని, వారం వారము చేసిన పనికి డబ్బులు చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉపాధి హామీ సిబ్బందిని నియమించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న ధర్నాలలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, రైతు సంఘం జిల్లా నాయకులు ఎదునూరి మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి హామీ కార్మికులు కొల్లూరి సిద్దిరాజు, సురివి పద్మ, అల్లంపల్లి భారతమ్మ, కడారి మల్లయ్య, బొల్లెపెల్లి బుచ్చమ్మ, సుగుణమ్మ, యండి. శాంది పాష, తెల్జురి బాలమ్మ, కంచం నీలమ్మ, షేక్ నజీమా, యాట సావిత్రి, యశోద, లక్ష్మమ్మ, రాణి, సత్తయ్య, పద్మ, శోభా, నాగరాణి, సుమలత, సరిత, జయమ్మ, పద్మ, అంసమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంను పరిశీలించిన

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 26

మహబూబాబాద్ జిల్లా జిల్లాలో ప్రారంభం అయిన లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం, అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, తో కలిసి కలెక్టర్ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025, ను పక్కగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలోని ( 390 ) మీసేవ ద్వారా ట్రైనింగ్ చేసి లైసెన్స్ లు పొందుటకు ఈరోజు మొదటి విడతగా (203) మందికి ఈ రోజు నుండి జూలై 26, వరకు (50) రోజులు పాటు ఉదయం:9గంటల నుండి సాయంత్రం:5 గంటల వరకు రెండు సెక్షన్స్ గా చేసి థీరి, ప్లాటింగ్ కు ఒకసెక్షన్, క్షేత్ర స్థాయి సర్వే, ప్లాటింగ్కు ఒక సెక్షన్ కింద తరగతులు, నిర్వహించి వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, శిక్షణా కార్యక్రమంకు హాజరైన సర్వేయార్లుకు సర్వే మెటీరియల్ అందచేశారు,

## సెంటర్ లైట్స్, అండర్ బ్రిడ్జి సమస్యను పరిష్కరించాలి.

- బి.ఎస్.పి ఆద్వర్యం లో జిల్లా కలెక్టర్ కి వినతి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 26

మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని సెంటర్ లైట్స్, అండర్ బ్రిడ్జి సమస్యను పరిష్కరించాలి అని బి.ఎస్.పి జిల్లా యూనిట్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ మాట్లాడుతూ అనేక రోజులుగా జిల్లా కేంద్రం లో వ్యవసాయ మార్కెట్ నుండి నర్సంపేట బైపాస్, జిల్లా జనరల్ హాస్పిటల్ నుండి మూడు కోట్ల రూట్ కు వెళ్ళే మార్గం లో అనేక సెంటర్ లైట్స్ వెలగడం లేదు అని ఆయన తెలిపారు. దీని వల్ల నిత్యం పాదచారులు, వాహనాలతో రద్దీ గ ఉండే ఈ ప్రాంతం లో యాక్సిడెంట్స్ అయ్యే ప్రమాదం వుంది అని ఆయన అన్నారు. అలాగే నెహ్రూ సెంటర్ నుండి పత్తి పాక వెళ్ళే మార్గం లో సెంటర్ లైట్స్ స్తంభాలు ఏర్పాటు చేసి చాలా లైట్స్ మాత్రం ఏర్పాటు చేయడం మరిచారు అని ఆయన వాపోయారు. మరియు అండర్ బ్రిడ్జి లో వర్షం వచ్చినా, రాకున్నా నిరంతరం మురుగు నీరు పేరుకుపోయి ప్రయాణికులకు ఇబ్బంది కర%శీ%గా మారిందని అని ఆయన తెలిపారు. నిత్యం వేలమంది ప్రయాణించే జిల్లా సెంటర్ ఇలాంటి సమస్యలు ఉండటం సిగ్గు చేటు అని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని లేని యెడల బి.ఎస్.పి ఆద్వర్యం లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు ఇస్సంపెల్లి ఉపేందర్, అసెంబ్లీ అధ్యక్షులు గుగులోత్ నరేష్ నాయక్ , గుంతేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఈశ్వరిపురి కాలనీలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం చేపడతా

- కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.26) జనసముద్రం న్యూస్

కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి డివిజన్ లోని ఈశ్వరిపురి కాలనీలో కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలసి సోమవారం రోజున కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ.. ఈశ్వరిపురి కాలనీ వాసులు పాదయాత్రలో తన దృష్టికి తీసుకొచ్చిన అంతర్గత రోడ్ల సమస్యను తెలుసుకొని తానే స్వయంగా కాలనీవాసులతో మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలసి పర్యటించారని తెలిపారు. ఈశ్వరిపురి కాలనీలోని ప్రస్తుతం ఉన్న అంతర్గత రోడ్లు అద్వాణంగా ఉన్నాయని వాటి స్థానంలో కాలనీ వాసుల కోరిక మేరకు నూతన సిసి రోడ్ల నిర్మాణం చేయిస్తామని వారికి హామీ ఇచ్చామన్నారు. సిసి రోడ్ల నిర్మాణం కొరకు సత్వర చర్యలు చేపట్టి ప్రతిపాదనలు అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించానన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాప్రా డిప్యూటీ ఇంజనీర్ రీ.బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్ మరియు సిబ్బంది, ఈశ్వరిపురి కాలనీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, సభ్యులు వేణు చారి మరియు కాలనీవాసులు, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి.అరుణ్ కిరణ్, యూత్ సభ్యులు మనోజ్ కుమార్, విజయ్ కుమార్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి మలిదిశ ఉద్యమ బెల్లి లలిత వర్ధంతి చిత్రపటానికి ఘనంగా నివాళులు...



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆడబిడ్డ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక మలిదశ ఉద్యమ నాయకురాలు బెల్లీ లలితక్క గారి 26వ వర్ధంతి సందర్భంగా వర్ధంతి సభలో ప్రసంగిస్తూ తెలంగాణ మలిదశ ఉద్యమానికి బీజం పోసిన భువనగిరి సభ లో బెల్లి లలిత గారు పోషించినటువంటి కీలక పాత్రను ఉద్దేశించి గుట్కా నిషేధం సారా నిషేధం మహిళల హక్కుల కోసం తన చివరి శ్వాస వరకు తెలంగాణ ప్రాంతంలోని నీళ్ల కోసం నిధుల కోసం నియామకాల కోసం ఆంధ్ర ప్రాంత నాయకుల చెర నుండి తెలంగాణ రాష్ట్ర విముక్తి కోసం బెల్లి లలిత గారు పోరాడినటువంటి వీర వనిత అని గుర్తు చేస్తూ వారి ఆశయ సాధన కోసం తెలంగాణ యువత కృషి చేయాలని అలాగే తెలంగాణ ఉద్యమకారుడు బెల్లి కృష్ణ గారి వారసుడు బెల్లి చంద్రశేఖర్ మన బోనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి గారిని కలిసి బెల్లి లలితక్క గారికి గారి విగ్రహ ఏర్పాటు విషయం విన్నవించగా మన ప్రియతమ నాయకుడు కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి కచ్చితంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బెల్లి లలితక్క గారి విగ్రహం ఏర్పాటు చేస్తానని బహిరంగంగా నిర్మోహమాటంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి గారికి విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడమ ప్రవీణ్ బెల్లి లలిత అక్క గారి వర్ధంతి సభలో ప్రసంగించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు బెల్లి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గుజ్జ రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేష్ శివకుమార్, ఇతర ప్రజా సంఘ నాయకులందరూ పాల్గొన్నారు.

# మాచర్లలో జూన్ 1న తెలుగు సినిమా పాటల పోటీలు

**జనసముద్రం న్యూస్: మాచర్ల, మే 26,** మాచర్ల న్యూస్ః గాన గంధర్వుడు డాక్టర్ ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం 79వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో జూన్ 1వ తేదీ ఆదివారం సాయంత్రం 7 గంటలకు డాక్టర్ ఎస్.పి బాలసుబ్రమణ్యం కళాపరిషత్ మాచర్ల వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి తెలిపారు. సోమవారం పట్టణంలోని సవేరా లాడ్జి బజార్లో ఉన్న మెడికల్ అసోసియేషన్ భవనంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీన ఉదయం 9 గంటలకు ఎంపిక జరుగుతుందని, ఈ ఎంపికలో 25 మంది గాయనీ గాయకులను ముగ్గురు న్యాయ నిర్ణేతలు



ఎంపిక చేస్తారని,ఎంపికైన గాయనీ గాయకులతో అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 10,000 రూపాయలు, రెండవ బహుమతి రూ.7,000లు, మూడవ బహుమతి రూ.5,000లు, నాలుగవ బహుమతి రూ.4,000లు, 5వ బహుమతి రూ. 3,000 రూపాయల నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎంపికైన మరో 20 మంది గాయనీ గాయకులకు ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కళాభిమానులు, కళాపోషకులు సంగీత ప్రియులు ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కళా పరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామ మూర్తి కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు,సహాయ కార్యదర్శి పులుసు శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరాలకు 9505453457, 9573786029, 9866537346 నంబర్లను సంప్రదించాలన్నారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి ప్రజల నుంచి 134 అర్జీలు

- **జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు..**



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 26.** ప్రజా సమస్యల పరిష్కార వేది క'లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరి ష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# హత్యా రాజకీయాలు వద్దు...అభివృద్ధి ముద్దు : యాగంటి మల్లిఖార్జునరావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల , మే 26** వెనుకబడిన పలనాడు ప్రాంతంలో ఇకనైనా హత్యా రాజకీయాలకు స్వస్తి పలికి, అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు అందరు సహకరించాలని, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు కోరారు. సోమవారం ఆయన మాచర్ల లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. హత్యా రాజకీయాల వలన అభివృద్ధి కుంటుపడటంతో పాటు,అనేక కుటుంబాలు రోడ్డును పడతాయి అన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. గుండ్లపాడు లో జరిగిన జంట హత్యలు బాధాకరమన్నారు. హత్య చేసిన వారితోపాటు హత్య కాబడిన కుటుంబాల పరిస్థితి ఏమిటన్న విషయం ఒక క్షణం ఆలోచిస్తే జరిగిన నష్టం అర్థమవుతుంది. క్షణికావేశంతో చేస్తున్న హత్యలు ఎన్నో కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్న విషయం ఇకనైనా తెలుసుకోవాలని హితవు పలికారు.. ఆధిపత్యం కోసం, మరియు నాయకుల మెప్పుకోసం ఒకరినొకరు హత్యలు చేసుకుంటూ పోతే నష్టపోయేది మీ కుటుంబాలే.... ఎటువంటి సమస్యలు ఉన్న కూర్చుని మాట్లాడుకుంటే పరిష్కారం అవుతాయని ప్రతి ఒక్కరు గమనించాలి...అభివృద్ధిలో వెనుకబడిన మన మాచర్ల ప్రాంతాన్ని మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఈ హత్యాకాండ వలన కుంటుపడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా మాచర్ల ప్రాంతంలోనే ఈ హత్య



రాజకీయాలు జరుగుతుండడం ఆందోళనకరమని పేర్కొన్నారు... ఇప్పటికైనా హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నవారు మానుకోవాలని కోరారు. హత్యా రాజకీయాలు మానుకొని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పల్లెలు రక్తసిక్తం కావడం వలన భయాందోళనలో ప్రజలు ఉండడంతో పాటు, అభివృద్ధి పనులు జరగమన్నారు. వెనుకబడిన మాచర్ల ప్రాంతంలో విద్యాపరంగా గణనీయ మార్పులు వచ్చి పిల్లలు మంచి మంచి ఉద్యోగాలలో స్థిరపడుతున్న, విషయం పెద్దలు గుర్తించాలని కోరారు. పిల్లల్ని ప్రయోజకులుగా తీర్చిదిద్దుకుంటే ఆ కుటుంబాలు ఎంతో అభివృద్ధి సాధిస్తాయి. ఒకరినొకరు చంపుకుంటూ పోతే కుటుంబంలోని మహిళలు, వారి పిల్లలు అనాధలుగా మారతారని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న చిన్న గొడవలను పెద్దవిగా చేసుకుంటూ వాటిని హత్యల వరకు తీసుకువెళ్లడం మంచి పద్ధతి కాదు. ఇకనైనా పల్నాడు ప్రాంతంలో అభివృద్ధి వైపు అడుగులు ఉండాలే కాని హత్యా రాజకీయాలు ఉండకూడదని కోరారు. ఈ ఫ్యాక్షనిజంలో నా తండ్రిని కోల్పోయి ఎన్ని ఇబ్బందులు పడ్డానో నాకు తెలుసునని యాగంటి ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పెద్ద దూరమైతే ఆయన మీద ఆధారపడినటువంటి భార్యాబిడ్డలు, మరియు అతని వృద్ధులైన తల్లిదండ్రులు పడే బాధ, ఆవేదన మాటల్లో చెప్పలేమని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో రాజీ పడేందుకు అవకాశం లేకపోతే పై స్థాయిలో పెద్దలు చాలామంది ఉంటారు. ఫ్యాక్షనిజం జోలికి వెళ్లి హత్యా రాజకీయాలు చేసుకుంటే పోలీస్ స్టేషన్లు, కోర్టులు చుట్టూ తిరిగి సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోవాల్సి ఉంటుంది. అందరూ కలిసికట్టుగా గ్రామ అభివృద్ధిలో పోటీ పడలేకనే రాజకీయంగా ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం హత్య రాజకీయాలు చేసుకోవడం ఇకనైనా మానుకోవాలని సూచించారు. ఇకనైనా కక్ష కార్పన్యాలు వదిలి గ్రామాభివృద్ధిలో ఒకరికి ఒకరు పోటీపడాలి. రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేసి, మిగతా సమయం అంతా గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా ముందుకు అడుగులు వేయాలి.. గ్రామ అభివృద్ధితో పాటుగానే ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దృష్టి సారించాలి. పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని, మహాత్మా గాంధీ అన్న నినాదాన్ని ఆదర్శంగా తీసుకొని ఇకనుంచి అందరూ పల్లెల్లో ప్రశాంతత నెలకొనేలా కృషి చేయాలి. పదవులు, రాజకీయాలు శాశ్వతం కాదు.. స్నేహాలు, బంధుత్వాలే శాశ్వతం అని యాగంటి మల్లిఖార్జునరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటేశ్వరరావు , తిక్కా కొండలు, ఆంజినేయులు, ప్రసాద్, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట కోదండరాముని దర్శించుకున్న మంత్రి అచ్చం నాయుడు




- **ఆలయ సంప్రదాయాలతో ప్రత్యేక పూజలు**

**ఒంటిమిట్ట,జనసముద్రం న్యూస్ మే 26:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు సోమవారం ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా మంత్రిని స్వాగతించి, విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను ఆయనకు అందజేశారు. ఆలయ పర్యటనలో ఆయనతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. "ఒంటిమిట్ట రామాలయం ఎంతో పవిత్రమైనది. రామనవమి బ్రహ్మోత్సవాలకు దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తారు. ఇలాంటి దివ్యక్షేత్రాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నాను," అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. మండల తహసీల్దార్ వెంకటరమణమ్మ, జాయింట్ డైరెక్టర్ డా. శారద, అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఉమా, డా. స్వాతి, ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, సిద్ధవటం మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు హరి, మండల నాయకులు దున్నూతల రఘురామ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, దిలీప్ కుమార్, పసుపులేటి వెంకటరమణ, సన్నీ, వినోద్ రెడ్డి, నవీన్ కుమార్, రోశయ్య, మల్లిఖార్జున లు పాల్గొన్నారు.

# గురజాల డీఎస్పీగా జగదీష్



**జనసముద్రంన్యూస్, మే 26, పల్నాడు జిల్లా, గురజాల** గురజాల డిఎస్పీగా జగదీష్ శనివారం రాత్రి మళ్లీ బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం ఆదివారం సివిల్స్ పరీక్షకు హాజరయ్యేందుకు విజయవాడ వెళ్లారు. సోమవారం నుంచి పూర్తిస్థాయిలో పనిచేస్తారని పోలీసు వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 10న డీఎస్పీగా ఉన్న జగదీశ్ ని రాజకీయ కారణాలతో డీఐజీకి ఎటాచ్ చేస్తూ అనధికార ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో ఆ రోజు నుంచి గురజాల డీఎస్పీ పోస్టు ఖాళీగా ఉంది. సత్తెనపల్లి డీఎస్పీ ఇన్చార్జిగా భాద్యతలు తీసుకున్నారు. పల్నాడులో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, గుండ్లపాడు జంట హత్యలు, రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంగా ఉండటం, డీఎస్పీ పోస్టు కీలకంగా ఉన్న నేపథ్యంలో ఖాళీగా ఉంచడం పద్ధతి కాదని గుర్తించిన పోలీసు శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒకసారి డీజీపీకి ఎటాచ్ అయిన అధికారికి తిరిగి అక్కడే పోస్టింగ్ ఇవ్వడం అరుదు. దాచేపల్లి, మాచవరం మండలాల పరిధిలోని రెండు కేసుల్లో అధికార పార్టీకి సరైన రీతిలో సహకరించ లేదని ఆయను డీఐజీకి ఎటాచ్ చేశారు. గ్రూప్- 1 అధికారిగా ఉన్న జగదీశ్ ని ఇలా ఎటాచ్ చేయడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నెలన్నరలో కొత్తగా డీఎస్పీగా ఎవరినీ నియమించకుండా మళ్లీ ఆయనకే పోస్టింగ్ ఇచ్చారు.

# రైతులకు ఇచ్చిన హామీలు అమలు ఎప్పుడు

- **ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య**

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 26** రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతులు నిరసన చేపట్టారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ -ఖరీఫ్ సీజన్ లో పండించే పంటలకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సూక్ష్మ పోషకాలు పచ్చిరొట్ట విత్తనాలు అందించాలని జూన్ మొదటి వారం నుండి ఖరీఫ్ ప్రారంభమవుతున్నది. జిల్లాలో ఇంతవరకు పంటల వారీగా ప్రణాళికలు, క్రెడిట్ ప్రణాళికలు, విత్తన ప్రణాళికలు ప్రకటించలేదు. సబ్సిడీ విత్తనాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 90 శాతం కౌలురైతులే వ్యవసాయం చేస్తున్నారు. వీరికి ఇంతవరకు కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయలేదు. గ్రామసభలు నిర్వహించలేదు. దీనివల్ల కౌలురైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అన్ని రకాల పంటల విత్తనాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. విత్తనాల ధరలు పెరగడంతో పాటు నాణ్యతలేని



విత్తనాలను బయట మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. చదువు లేని రైతాంగ అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కల్తీ, నకిలీ విత్తనాలు రైతాంగానికి అంటగడుతున్నారు. దీనివల్ల రైతన్న తీవ్రంగా నష్టపోతున్నారు. గత సంవత్సరం ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయి. నాణ్యతలేని విత్తనాలు అమ్ముతున్న షాపులలో ఇటీవల కాలంలో రాష్ట్రం లో ఎక్కడా కూడా తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇంతవరకు అమలు చేయలేదు. ప్రస్తుత పరిస్థితులు రైతులు,కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఇటువంటి చర్యలు చేపట్టలేదు తక్షణం రైతులకు పెట్టుబడి సాయం అంద విధంగా అన్ని రకాల పంటల విత్తనాలను 90 శాతం సబ్సిడీతో చిన్న,సన్న కారు మరియు కౌలురైతులకు అందించాలి. పచ్చిరొట్ట విత్తనాలను మరియు సాయిల్ టెస్ట్ ఆధారంగా సూక్ష్మ పోషకాలను పూర్తి సబ్సిడీతో అందించాలి. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ ఖరీఫ్ సీజన్కే రైతన్నకు అందించాలి భూమిలేని కౌలు రైతులందరికీ ఈ పథకాన్ని వర్తింప చేయాలి ఉత్పత్తి ఖర్చులు పెరిగినందున స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు అందించాలి. రెండు లక్షల రూపాయలు వరకు హామీ లేని పంట రుణాలు కౌలు రైతులకు అందించాలి. వ్యవసాయంత్ర పరికరాలను చిన్న,సన్న కారు రైతులకు మరియు కౌలురైతులకు పూర్తి సబ్సిడీతో అందించాలి. ప్రాజెక్టులు కింద ఉన్న ప్రధాన కాల్వలు, పంట కాల్వలు, పిల్ల కాల్వలలోగల గుర్రపు డెక్క, తోడికాడ తొలగించాలి. పేరుకుపోయిన పూడిక తీయాలి. తుప్పు పట్టిన గేట్లను తొలగించి కొత్త వాటిని అమర్చాలి. గ్రామ సభలు నిర్వహించి, భూ యజమాని ప్రమేయం లేకుండానే నేరుగా కౌలురైతులను గుర్తించి కౌలు గుర్తింపు కార్డులు తక్షణమే జారీ చేయాలి. పెరుగుతున్న విత్తనాల ధరలను తగ్గించాలి. కల్తీ, నాసిరకం విత్తనాలు నిరోధించడానికి వ్యవసాయ శాఖ తనిఖీ బృందాల ఏర్పాటు చేయాలి. అక్రమాలకు పాల్పడుతున్న విత్తన కంపెనీలను, డీలర్స్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహ సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు వడ్లమూరి హరినాథ్ నాయుడు బాలకృష్ణారెడ్డి రైతులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణ కై ఉద్యమాన్ని కొనసాగిద్దాం








- **కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణాన్ని నిలుపుదల చేయాలి ,తొలగించిన కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణ విధుల్లోకి తీసుకోవాలి : ఏఐటీయూసీ, సిఐటియు డిమాండ్**

**జనసముద్రంన్యూస్, మే 26, నర్సరావుపేట** రాష్ట్రవ్యాప్తంగా విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరణ కాకుండా నిలుపుదల చేయాలని మరియు తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరణ చేసే విధానాన్ని నిలువుదల చేయాలని, గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నర్సరావుపేట లోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి పల్నాడు జిల్లాకలెక్టర్ పి అరుణ్ బాబు కి మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, సిఐటి యుజిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ,సత్యనారాయణ రాజు, జమ్మలమూడి వెంకటేశ్వర్లు, రోడ్డు అంజిరెడ్డి, అబ్రహం ,శ్రీనివాస్ రెడ్డి మరియు సిఐటియు నాయకులు ఎస్ కే సిలారు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కడప మహానాడు జయప్రదం చేయాలి

**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, మే 26:** ఈనెల 27 28 29 తేజీలలో కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట అధ్యక్ష కార్యదర్శులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు పిలుపునిచ్చారు తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పరిష్కరించుకొని



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు ఈ మహానాడుకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు ఒంటిమిట్ట మండలం నుంచి టిడిపి శ్రేణులు హాజరుకావాలని కోరారు



# తొలగించిన స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి.

- సొంతగనులు కేటాయింపుకు కేంద్రంపై రాష్ట్రం వత్తిడి తేవాలి.
- కార్మికుల సమ్మె డిమాండ్లు పరిష్కరించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి.
- మీడియా సమావేశంలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు



**జనసముద్రం న్యూస్,జగదంబ జంక్షన్,విశాఖపట్నం,మే26**
స్టీల్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికులు గత ఏడు రోజులుగా సమ్మె చేస్తున్నారు. జీతాలు పెంచాలనో లేదా రెగ్యులరైజ్ చేయాలనో వాళ్లు సమ్మె చేయడం లేదని, ప్రభుత్వమే పథకం ప్రకారంగా కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించడం వలన ఈరోజు కార్మికులు సమ్మెలో ఉన్నారని తెలియజేశారు. ఇది జీవన్మరణ పోరాటం. ఈ పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు తెలిపారు. విశాఖపట్టణానికి సోమవారం పార్టీ సీనియర్ నాయకులు రమణారావు సంస్మరణ సభకు హాజరైన రాఘవులు జగదాంబ వద్ద గల పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడుతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. రాఘవులు మాట్లాడుతూ ఇప్పటికే మూడు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను అన్యాయంగా, అక్రమంగా యాజమాన్యం తొలగించిందన్నారు. ఎటువంటి చట్టాలను, నిబంధనలు పాటించకుండా తొలగించడాన్ని తీవ్రంగా ఖండిరచారు. చట్ట ప్రకారం ఏద్కెనా కంపెనీలో కార్మికులను తొలగించినట్టయితే సర్వీస్ కాలానికి లెక్క కట్టి కాంపెన్సేషన్ చెల్లించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఆ పద్ధతిని కూడా యాజమాన్యం పరిగణలోకి తీసుకోకపోవడం శోచనీయమన్నారు. శాశ్వత ఉద్యోగి విఆర్ఎస్ పెట్టుకుంటే సర్వీస్ కాలానికి రావాల్సిన బెనిఫిట్స్, న్యాయంగా రావాల్సిన వాటిని చెల్లించాలి. అసలు తొలగించడమే అన్యాయమైతే వీరిపై అమానుషంగా యాజమాన్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అన్ని కార్మిక సంఘాలు ముక్తకంఠంతో కార్మికులను తొలగించకూడదని డిమాండ్ చేస్తున్నాయన్నారు. అయినా గాని ప్రభుత్వం పట్టించుకోకపోవడం తగదన్నారు. ఈ కాంట్రాక్ట్ కార్మికులలో ఎక్కువమంది నిర్వాసితులు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఆనాడు తెలుగుప్రజలు పోరాటం చేస్తే ఇక్కడ నిర్వాసితులుగా ఉన్నవారు భూములు ఇచ్చి త్యాగం చేశారని గుర్తు చేశారు. విశాఖపట్నంని స్టీల్ హబ్ గా తయారు చేస్తానన్న చంద్రబాబు ఉన్న స్టీల్ ప్లాంట్ ని కొద్దికొద్దిగా అమ్మేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఇదేనా స్టీల్ హబ్ అని ప్రశ్నించారు. స్టీల్ హబ్‌గా తయారు చేయడమంటే వున్న స్టీల్ ప్లాంట్‌ని బలహీనపరచడం, కొత్త ప్రైవేట్ స్టీల్ ప్లాంట్లను తీసుకురావడం, వాటికి సొంతగనులు కేటాయించడం, అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించడమేనా మీ స్టీల్ హబ్ విధానమని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తయారు చేస్తానని చాలాకాలంగా చెబుతున్నారు. మరి 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ముందుకు పోవాలంటే స్టీల్, సిమెంటు వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనేక సౌకర్యాల ఫ్యాక్టరీలు ఇంకా పెరగకుండా, ఉత్పత్తి పెరగకుండా ఎలా వికసిత భారత్ తయారవుతుందన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ని రక్షించడంతోపాటు ఇంకా విస్తరించి, బలపరిచి కొత్త ఉద్యోగాలు చేర్చుకొని ఉంటేనే మోడీ చెప్తున్న దేశం అభివృద్ధి అవుతుంది తప్ప ప్రైవేట్ ద్వారా కాదన్నారు. ఉన్న స్టీల్‌ప్లాంట్ ని సామర్థ్యంతో నడపడం, కొత్త బ్లాస్ట్‌పర్నేస్‌ను, బాయిలర్స్‌ను పెంచి విస్తరించడానికి తగిన ఏర్పాట్లు చేయడం, ఉన్న ఉద్యోగులను తొలగించకుండా ఇంకా అదనంగా ఉద్యోగులను చేర్చుకోవడం, దీనికి సొంత గనులు కేటాయించడం వంటి చర్యలు ఉండాలన్నారు. విస్తరణ జరిగితే మిగిలిన 8 వేల నిర్వాసితుల కుటుంబాలకు శాశ్వత ఉద్యోగాలు కల్పించొచ్చన్నారు. దీనివల్ల రాష్ట్ర అభివృద్ధికి, దేశ అభివృద్ధికి, ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చే విధంగా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను వ్యవస్థలన్నింటిని మోనట్కైజేషన్ పేరుతో కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అప్పజెప్పాలన్న దుర్బుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. రెండవ దఫా ఎసెట్ మోనిట్కైజేషన్ చేస్తామని నిన్ననే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రభుత్వ ఆస్తులు ఎక్కడెక్కడ అయితే ఉన్నాయో వాటిని స్వాధీనం చేసుకోవడం, అమ్మేయడం, డబ్బులు చేసుకోవడం అదే మానిట్కైజేషన్ అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను, వాటి ఆస్తులను కాజేయడమేనన్నారు. ఈ విధానంలో విశాఖ స్టీల్ ప్లాంట్ కూడా రాబోయే కాలంలో పోయే ప్రమాదం ఉందని తెలిపారు. అందుకే ముఖ్యంగా తెలుగు ప్రజలందరూ ఈ ప్లాంట్‌ను కాపాడుకోవడం కోసం ప్రతిఘటన పెంచాలని కోరారు. తక్షణం తొలగించిన 3,000 మందిని పనిలో పెట్టుకోవాలి. అదనంగా తొలగించడానికి 2వేల మంది కార్మికుల లిస్టులను రద్దు చేయాలని, సొంత గనులు కేటాయించాలని ప్లాంటు పరిరక్షణ కోసం కట్టుబడి ఉండేలా రాష్ట్ర కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ?? రాష్ట్రాలకు రావాల్సిన వాటాలు గురించి నోరు మోదపని బాబూ, పవన్ నీతి అయోగ్ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరు హాజరయ్యారు. ఈ సమావేశంలో స్టీల్ ప్లాంట్ గురించి కనీసం మాట్లాడినట్టుగా వార్తలు రాలేదు. అంటే స్టీల్ ప్లాంట్ ను వదిలించుకునే కుట్రలో భాగస్వాములు అయినట్టుగా భావించాల్సి వస్తుందని అన్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో రాష్ట్రం గురించి, రాష్ట్ర ప్రయోజనాల గురించి, రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి కనీసం ప్రస్తావించలేదన్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెళ్ళిన వారు, వెళ్ళని వారు వారి రాష్ట్రాలకు రావలసినటువంటి పన్నుల వాటాల గురించి, బకాయిలు గురించి మాట్లాడినట్టుగా వార్తలు వచ్చాయి. ఏమి మాట్లాడకుండా ఉపదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉంటే, మోడీనీ పొగిడే పనిలో పవన్ కళ్యాణ్ ఉన్నారన్నారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 4స్థానంలోకి వచ్చిందని ప్రధానమంత్రి ఈ సమావేశంలో ప్రకటస్తే, ఇది మోడీ గొప్పతనంగా పవన్ కళ్యాణ్ చెప్పారన్నారు. పవన్ కళ్యాణ్‌కి వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలని రాఘవులు తెలిపారు. మన దేశ జనాభా 140 కోట్లుగా ఉందన్నారు. జిడిపి ఎన్నో స్థానానికి వెళ్లినా దేశనికి ప్రయోజనం లేదన్నారు. మన దేశం తలసరి ఆదాయం చూస్తే ప్రపంచంలో 136 స్థానంలో ఉందన్నారు. మన దేశానికి 2900 డాలర్లు మాత్రమే తలసరి సగటు ఆదాయం. చైనాకి 12 వేల డాలర్లు తలసరి సగటు ఆదాయం అయితే అమెరికాకు 80 వేల డాలర్లు ఉందన్నారు. జపాన్ కి 33 వేల డాలర్లు ఉంటే జర్మనీకి 50 వేల డాలర్లు అన్నారు. జపాన్ కు మించి నాలుగో స్థానంలో ఆర్థిక వ్యవస్థ ఉందని చెప్పి చెప్పుకోవడంలో ఉపయోగమేమీ లేదన్నారు. ప్రక్కనే ఉన్న చైనా తో పోల్చి చూసినా గాని మనం ఎంతో దూరం ప్రయాణం చేయాల్సి ఉందని గుర్తు చేశారు. ఈ వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. నీతి అయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి “వికసిత రాజ్” “వికసిత భారత్” అని పేరు పెట్టారు. అంటే అభివృద్ధి చెందిన రాష్ట్రాలు అయితే, అభివృద్ధి చెందిన భారత్ అన్న మాట. రాష్ట్రాల అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రాలకి 50 శాతం పన్నుల్లో వాటా కావాలని అన్ని రాష్ట్రాలు అడుగుతున్నా ప్రధాని మాట్లాడటం లేదు. నీటి వివాదాలు చాలా రాష్ట్రాల మధ్య ఉన్నాయి. నీటి వివాదాలు పరిష్కారం చేయకపోగా మరింత పెంచుతుందన్నారు. మొత్తం పన్నుల్లో జిఎస్‌టి కన్నా సెస్ రూపంలో కేంద్రం ఎక్కువ వసూలు చేస్తున్నది. 20 శాతం సెస్ రూపంలో వస్తున్న ఆదాయం రాష్ట్రాలకి పంచాల్సిన అవసరం లేదు కాబట్టి కేంద్రం ఈ వైఖరి తీసుకుందన్నారు. రాబోయేకాలంలో సెస్ ద్వారా ఆదాయాన్ని పెంచాలని కేంద్రం చూస్తుందన్నారు. అందుకే సెస్‌లో వాటాలు కావాలని రాష్ట్రాలు అడుగుతున్నాయి అన్నారు. ప్రతి రాష్ట్రాలకు న్యాయంగా రావాల్సిన తమ వాటాలు 3వేల నుండి 15వేల కోట్ల రూపాయల వరకు బకాయిలను పెట్టిందని గుర్తు చేశారు. బకాయి చెల్లింపు కోసం ఈ సమావేశంలో ఎందుకు మోడీ మాట్లాడలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో రాష్ట్రాల హక్కులను హరిస్తుందని విమర్శించారు. ఫెడరల్ వ్యవస్థనే పూర్తిగా ధ్వంసం చేస్తుందని దుయ్యబట్టారు. ఈ ఫెడరల్ వ్యవస్థ కోసం గతంలో చంద్రబాబునాయుడు మాడినట్లు గుర్తుచేసారు. ఈరోజు ఎన్‌డిఎ కూటమిలో చేరి చంద్రబాబు ఫెడరల్ వ్యవస్థను, రాష్ట్రాలకు హక్కులను తాకట్టుపెట్టారన్నారు. రాష్ట్రాల అభివృద్ధి చెందకుండా, ఫెడరల్ వ్యవస్థ బలపడకుండా దేశం ఎలా అభివృద్ధి అవుతుందని ప్రశ్నించారు,

# 48వ వార్డులో నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పిజిఆర్ఎస్ లో పిర్యాదు చేసిన గంకల కవిత అప్పారావు యాదవ్



- ప్రస్తుతం ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరిన గంకల
- దేవాలయాలలో మంచినీరు,విద్యుత్ సౌకర్యం,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వినతి అందచేత
- ఇందిరానగర్ -3లో సామాజిక భవనం పై రెండవ అంతస్తు నిర్మాణం చేపట్టాలని వినతిలో పేర్కొన్న గంకల
- జాతీయ రహదారిపై దొంగతనాలు జరగకుండా నూతన వీధి దీపాలు,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వినతి

**జనసముద్రం న్యూస్, కప్పరాడ, కంచరపాలెం,విశాఖపట్న ,మే26**
జీవీఎంసీ 48వ వార్డులో పలుచోట్ల నూతన అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలని,ప్రస్తుతం ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, దేవాలయాల్లో కనీస వసతులు కల్పనకు కృషి చేయాలని, దొంగతనాలు జరగకుండా అరికట్టేందుకు నూతన వీధి దీపాలు,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ విశాఖ జిల్లా కలెక్టర్,జీవీఎంసీ ఇంచార్జ్ కమీషనర్ హరేంద్ర ప్రసాద్ కు,జీవీఎంసీలో పిజిఆర్ఎస్ లో సోమవారం పిర్యాదు అందజేశారు. 1) 48వ వార్డులో అధిక శాతం కొండ ప్రాంతం ఉండడంతో దాదాపుగా రోజువారీ పనుల నిమ్మితం వెళ్తూ జీవనం సాగిస్తున్నారు.వార్డులో తక్కువ ప్రదేశంలో ఎక్కువ మంది నివసించడం ద్వారా ప్రస్తుతం ఉన్న అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు సరిపోక పోవడం,కొండ ప్రాంతంలో ఎత్తు ప్రదేశంలోకి వెళ్లడం ఇబ్బంది అవ్వడం,చాలా ఇబ్బందులు పడుతున్నారు.అందులో ముఖ్యంగా ఇందిరానగర్ –3,బాపూజీ నగర్,పల్నాటి కాలనీ,శ్రీనివాస్ నగర్ లో నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ కోరారు 2)వార్డులో ఇందిరానగర్ –1,ఇందిరానగర్ –2,ఇందిరానగర్ –4,ఇందిరానగర్ –5, జై భారత్ నగర్,నీలకంఠ నగర్ ప్రాంతాలలో అంగన్వాడీ కేంద్రాలు,బాపూజీ నగర్ లో ఒక బాల్యం కేంద్రంలో మంచినీరు,విద్యుత్ దీపాలు, టాయిలెట్స్ సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల అక్కడికి వచ్చే పిల్లలు,వారి తల్లిదండ్రులు,సిబ్బంది పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున అంగన్వాడి,బాల్యం కేంద్రాలలో మున్సిపల్ మంచినీరు పైప్ లైన్, విద్యుత్ సౌకర్యం,విద్యుత్ దీపాలు ఏర్పాటు, సీసీ కెమెరాలు, టాయిలెట్స్ సదుపాయం కల్పించాలని కోరారు. 3)వార్డులో ఇందిరానగర్ –2లో కృష్ణుని దేవాలయం, ఇంద్రనగర్ –5లో నూకాలమ్మ దేవాలయంకు అధిక సంఖ్యలో భక్తులు వస్తుండడంతో మంచినీరు సదుపాయం, సీసీ కెమెరాలు,విద్యుత్ దీపాలు,విద్యుత్ కనెక్షన్,పలు సదుపాయాలు లేక భక్తులు, ఆలయ అర్చకులు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారని తక్షణమే మున్సిపల్ మంచినీటి పైప్ లైన్,సీసీ కెమెరాలు,విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. 4) కొండపై వాహనాలు పార్కింగ్ చేయడానికి వీలు లేక జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలు,ఆటోలు పార్కింగ్ చేయడం వలన చిల్లర దొంగలు ఆటోలలో బ్యాటరీలు,ద్విచక్ర వాహనాల్లో పెట్రోలు, టైర్లను దొంగతనం చేస్తున్నారు.దీంతో రోజువారీ కూలీ పనులకు వెళ్లే ప్రజలకు వారి జీవన విధానంపై భారం మోపుతుంది.కావున 48 వ వార్డులో చాలా ప్రధాన ప్రదేశాలలో సుమారు 100 వరకు 70 ఎమ్ ఎమ్ (70%వీవీ%)నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ కోరారు. 5) ఇందిరానగర్ –3లో గల సామాజిక భవనం కు మొదటి అంతస్తు మంజూరు చేసినచో గ్రామ ప్రజలు యొక్క డ్వాక్రా సమావేశాలుకు, సామాజిక సమావేశములు మరియు చిన్న చిన్న వేడుకలు జరపుకోవడానికి ఉపయోగ పడుతుందని, కావున ఇంద్రానగర్ –3 లో నూతన సామాజిక భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. పైన పేర్కొన్న ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్,జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ హరేంద్ర ప్రసాద్ సానుకూలంగా స్పందించారని గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు

# ఒంటిమిట్ట కోదండ రాముని దర్శించుకున్న



- పిఠాపురం మాజీ ఎమ్మెల్యే శ్రీవత్సవాయి సత్యనారాయణ వర్మ,

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 26:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే శ్రీవత్సవాయి సత్యనారాయణ వర్మ సోమవారం దర్శించుకున్నారు కోదండ రామాలయ విశిష్టతను అర్చకులు మాజీ ఎమ్మెల్యే వివరించారు అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు ఆయనకు ఆలయం మర్యాదలతో టిటిడి అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు కాకినాడ జిల్లా పిఠాపురం మండలం పి దొంతమూరు గ్రామానికి చెందిన సత్యనారాయణ వర్మ గడచిన24సంవత్సరాలనుండి పిఠాపురం నియోజకవర్గం లో పలు సేవా,పార్టీ కార్యక్రమాలు నిర్వ్యహన.2014 – 19 మధ్యకాలంలో శాసనసభ్యునిగా ఎన్నిక. కానీ వినీ ఎరుగని రీతిలో నియోజకవర్గంలో 2800 కోట్ల తో నియోజకవర్గం అభివృద్ధి... ప్రధాన ఆధారమైన వ్యావసాయానికి రెండు పంటలు నీరు అందించడానికి ఏలేరు ,గోదావరి నదులను అనుసంధానం చేసి పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా పుష్కలంగా నీటి సరఫరా చేయించిన ఏకైక నాయకుడు మన వర్మ.

# పోలవరం నియోజకవర్గంలోని 7 మండలాలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి (మే 26)**
పోలవరం నియోజకవర్గం లోని ఏడు మండలాలైన పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, టీ.నరసాపురం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు మరియు సిబ్బందితో పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బర్రింకలపాడు లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఉపాధి హామీ శ్రామికుల సంఖ్య ఏవిధంగా ఉందో తెలుసుకున్నారు, గ్రామస్థాయిలో మ్యాండేజ్ పెరిగే విధంగా సిబ్బంది విధులు నిర్వర్తించాలని కోరారు. ప్రజలు ఉపాధి హామీ పథకంలో పనులకు వచ్చే విధంగా సిబ్బంది చొరవ తీసుకోవాలని, పని దినాలు పెంచి ప్రతి శ్రామికుడికి సరైన వేతనం చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరు అవినీతికి తావు లేకుండా చూడాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ఆలోచన చేస్తున్నట్లు, ఏడు మండలాల్లో ఉన్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బిఎఫ్టీలు, ఏపీవోలు ఇకనుండి అప్రమత్తంగా తమ విధులు నిర్వహించాలని కోరారు. ఏ సమయంలోనైనా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మికంగా పనుల వద్దకు వచ్చి తనిఖీలు నిర్వహిస్తామన్నారు,ఆ సమయంలో నిర్లక్ష్యం గా ఎవరు ఉన్నా వారిపై చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు.పోలవరం నియోజకవర్గానికి ఇంతకముందు ఎప్పుడూ లేని విధంగా ఉపాధి హామీ పథకం లో 60కోట్ల పై చిలుకు నిధులు వచ్చాయని,పోలవరం నియోజకవర్గం అంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకి,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణికి ప్రత్యేక అబిమానం అన్నారు.రానున్న రోజుల్లో ఇంకెన్నో నిధులు నియోజకవర్గానికి వచ్చే అవకాశం ఉందని కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు

# పసుపు పండగ సందర్భంగా గువ్వల చెరువులో భోజన ఏర్పాట్లను పరిశీలించిన మండిపల్లి డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, నిచ్చల్ నాగిరెడ్డి



**రామాపురం, జనసముద్రం న్యూస్ మే 26:**
కడపలో నిర్వహించే మహానాడు సందర్భంగా సోమవారం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి లు రామాపురం నందు భోజన వసతి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి లు మాట్లాడుతూ... ఈనెల 27, 28, 29 తేదీలలో కడప పట్టణం, చింతకొమ్మదిన్నె మండలం, పబ్బాపురం సమీపంలో నిర్వహించే మహానాడు సందర్భంగా రాయచోటి ప్రాంతం నుంచి మహానాడుకు వెళ్లే టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ



సభ్యులకు భోజన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి వాహనాలలో వచ్చే వాహనదారులకు ప్రత్యేక వాహన పార్కింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చింతలపూడి మండలం పంతంగలగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే26**
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము కామవరపుకోట మండలం ఈస్ట్ యడవల్లి గ్రామము నకు చెందిన చింతా సత్యనారాయణ బెల్ట్ షాపు నిర్వహించు చున్నాడని , తనిఖీలు చేయగ అతని వద్ద నుండి (10) మద్యం బాటిల్స్ (డ్యూటీ పెయిడ్ లిక్కర్ ) ను స్వాధీన పరచుకొని, అతని పై కేసు నమోదు చేయడమైనది! అలాగే పాత నాటు సారాయి కేసులో చింతలపూడి మండలం తలార్లపల్లి నకు చెందిన , దేశావతు శ్రావణి ను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ చింతలపూడి మరియు లింగపాలెం మండలం సింగగూడెం , సుందరరావు పేట గ్రామాల నుండి చిట్టిబొమ్మ రామచంద్రరావు , కటారి యశోదా లను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ లింగపాలెం తహసిల్దార్ వారి ముందు 129 బిఎస్ చట్టం ప్రకారము సత్ప్రవర్తన తో మెలుగుతానని బైండ్ ఓవర్ బాండ్ నకు హాజరు పరచగా , మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ చేయడమైనది! అలాగే ఈ రోజు చింతలపూడి మండలం నామవరం గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్, సెక్రటరీ, ఈ ఆర్ ఓ ,గ్రామ పంచాయతీ మెంబర్, గ్రామ పెద్దలు, గ్రామ మహిళ పోలీసు అందరి సమక్షం లో నామవరం గ్రామం లో నాటు సారాయి రహిత గ్రామము గా తీర్మానించడమైనది!ఈ కార్యక్రమంలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు, అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు అని చింతలపూడి సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!



# ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జె ఎ సి ఉద్యమానికి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు - మడివి నెహ్రూ


జనసముద్రం న్యూస్,తేది 27

ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో, టీఏసిని ఏర్పాటు చేసి, ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టాన్ని చేసి, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలు స్థానిక ఆదివాసి లేకే కేటాయించాలని, మెగా డీఎస్సీ లో ఏజెన్సీ పోస్టను మినహాయించి, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గత 13 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీడీఏల వద్ద రిలే నిరాహార దీక్షలతో అవిశ్రాంతి ఉద్యమాన్ని కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఉద్యమాలకు ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

ఈ మేరకు సోమవారం సెంట్రల్ ఆర్గనైజర్ కామ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మడివి నెహ్రూ, ప్రధాన కార్యదర్శి, కారం దారయ్య, జిల్లా సహాయ కార్యదర్శి సోంది ప్రసాద్ చింతూరు ఐటిడిఏ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని పూల మాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతూరు ఐ టి డి ఎ పి ఒ అపూర్వ భరత్ ఐ ఎ ఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా మడివి నెహ్రూ మాట్లాడుతూ..

రాజ్యాంగబద్ధమైన హక్కులను రాజ్యాంగబద్ధంగా





సాధించుకునేందుకు ఆదివాసి నవతరం పిడికిలి బిగించిందని, తొలితరం తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా ఆదివాసీలకు దక్కిన ఆదివాసి ప్రాంత ఉద్యోగాలు గౌరవ సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమైన తీర్పు కారణంగా యావత్ ఆదివాసి సమాజం ఆందోళనకు గురైందని. ఆదివాసీలకు ఉద్యోగ హక్కులు అందడం ఎంత ముఖ్యమో తెలుగుదేశంప్రభుత్వవిధాననిర్ణయంపునరుద్ధరించడం ఈతరం తెలుగుదేశం ప్రభుత్వానికి అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఎలక్షన్లలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఆలస్యంగానైనా సరే టీఏసిని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టిఎసి సభ్యులు ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ, వెంటనే సమావేశమై ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టాన్ని రూపొందించి. మెగా డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ నేత్రుత్వంలో ఎటపాక మండల ఛైర్మెన్ ఆధ్వర్యంలో ఈ దీక్షలు జరిగాయి. వి ఆర్ పురం జడ్ పి టి సి వాల్ల రంగా రెడ్డి, మట్టపల్లి సర్పంచి పిట్టా రామారావు, చింతరేగుపల్లి పెస కమిటీ ఉపాధ్యక్షులు కోటం జయరాజు, ఎ ఎస్ పి సీనియర్ నాయకులు సున్నం కన్నారావు దంపతులు సందర్శించారు. ఈ దీక్షల్లో మడివి సాయి, సోడి అర్జున్, వీసాల శ్రీలక్ష్మి, మడివి నవ్య, కారం చందన సాయి ప్రియ, కుంజా లక్ష్మీ అశ్లేష, మడివి గురుత్వ సమంద సింగ్, తాటి మోక్ష త్రయంబిక, మడివి సూక్ష్మ సరంద సింగ్, కారం జోష్నా సాయి ప్రేమికలు పాల్గొన్నారు

# కూటమి నాయకులు ప్రజలు తిరంగ ర్యాలీ






అల్లూరి జిల్లా,చింతూరు డివిజన్.
జనసముద్రం న్యూస్,తేది 27

ఆపరేషన్ సింధూర్ విజయాన్ని హర్షిస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేర తిరంగా విజయ యాత్ర ర్యాలీ కార్యక్రమాన్ని ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు నలజాల. శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన తిరంగా విజయ యాత్ర ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్, బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్, టిడిపి అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గణేశుల రంజిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నెల్లిపాక సెంటర్ నుండి బై పాస్ రోడ్డు మీదుగా ఈ కార్యక్రమం కూటమి నేతలు కార్యకర్తలు, అభిమానులతో తిరంగా ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయక ప్రజలపై ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా ఉగ్ర స్థావరాలపై భారత్ త్రిదళ సేనలు మెరుపు దాడులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆపరేషన్ సిందూర్‌పేరుతో చేపట్టిన యుద్ధానికి ఉగ్రమూకలతో పాటు పాకిస్తాన్ పాలకులు సైతం గడగడలాడుతూ భారత్ ఎదుట మోకరిల్లారన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జయహో ఇండియన్ ఆర్మీ నినాదంతో తిరంగా విజయ యాత్ర ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.

హిందువులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి హతమార్చిన ఉగ్రవాదాన్ని అంతమొందించడం తోపాటు ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పే రీతిలో ప్రధాని నరేంద్ర మోడీ ఉక్కు సంకల్పంతో భారత్ సత్తా నిరూపించారని కొనియాడారు. యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చింత దుర్గారావు, టిడిపి నెల్లిపక గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణ, జనసేన కార్యకర్త మందా సుబ్రహ్మణ్యం, నెల్లిపాక విద్యా కమిటీ చైర్మన్ కే బాలరాజు, వార్డ్ మెంబర్ శంకర్, గ్రామ నెల్లిపాక గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి గొండెల నరేష్ కుమార్, పాయం సంతోష్, షబ్బీర్, ఊకె వెంకన్న, రెడ్డి రవికుమార్, బిజెపి ,టిడిపి, జనసేన, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

- విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ... జిల్లా ఎస్పీ వి.రత్న
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 70,ఫిర్యాదులు.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి,పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ...జిల్లా ఎస్పీ

పుట్టపర్తి, జనసముద్రం న్యూస్, మే 27:

జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ వి.రత్న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.




జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి..ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని,సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదు వేదికలో, కుటుంబ కలహాలు, భూతగాదాలు,అత్తారింటికి వేధింపులు,ఆన్లైన్ మోసాలు,తదితరసమస్యలపైఫిర్యాదులుఅందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్,లీగల్ అడ్వైజర్ సాయినాథ్, రెడ్డి,ఎస్బిసిఐబాలసుబ్రహ్మణ్యంరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# తనకల్లు బొంతలపల్లి గ్రామం సర్వేనెంబర్ 183-ఏ ప్రభుత్వ భూమి నందు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి.

- సిపిఐ జిల్లా కార్యదర్శి యం. వేమయ్య యాదవ్.
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి. కదిరిప్ప

తనకల్లు, జనసముద్రం న్యూస్, మే 27:

తనకల్లుమండలం బొంతలపల్లి గ్రామం సర్వేనెంబర్ 183-ఏ ప్రభుత్వ భూమి నందు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించి ధర్నా అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి యం.వేమయ్య యాదవ్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలు దళిత బడుగు బలహీన వర్గాలకు



చెందినటువంటి పేదలు గుడిసెలు వేసుకుని దాదాపుగా 150 కుటుంబాలు రోజు వారి కూలి పని చేసుకుంటూ 4 సంవత్సరాల నుండి ఇక్కడే నివాసం ఉంటున్నారు.ఇంటి పట్టాలు మంజూరు చేయాలని పలుమార్లు అధికారులకు అర్జీలను సమర్పించడం జరిగింది.అయినా అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదు ప్రస్తుతం తనకల్లు తహశిల్దార్ గుడిసెలు ఖాళీ చేయమని లేదంటే పోలీసుల సమక్షంలో గుడిసెలను తొలగిస్తామని అంతే కాకుండా గుడిసెలు వేసిన వారిపై కేసులు పెడతామని చెప్పి భయభ్రాంతులకు గురి చేయడం సరికాదు కచ్చితంగా గుడిసె వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేయాల్సిందే లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతాము ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ కదిరి డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడప్ప యాదవ్ మండల కార్యదర్శులు రెడ్డప్ప, అంజనప్ప నాయకులు రవి, నిజాముద్దీన్,రెడ్డప్ప, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు:జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 27.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు సంబంధించి ఫిర్యాదులను నేరుగా కలెక్టరేట్ నరసరావుపేట లో లేదా ఆయా మండలాల్లో సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కర వేదిక లో గాని ఫిర్యాదులు సమర్పించవచ్చని తెలిపారు. పరిష్కార వేదికకు హాజరు కాలేని వారు టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి ఫిర్యాదుల నమోదు చేయించుకోవచ్చని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఇచ్చిన ఫిర్యా దులకు సంబంధించిన స్థితిని తెలుసుకు నేందుకు మరియు సమాచారం తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ చెప్పారు.

అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నేరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.



# గ్రామ పెద్దల తో రాకాసమ్మ జాతర పోస్టర్ విడుదల

అల్లూరి జిల్లా చింతపల్లి, జనసముద్రం న్యూస్ తేది 27



లంబసింగి గ్రామంలో శ్రీశ్రీ రాకాశమ్మ జాతర మహోత్సవం జూన్ 1-3 తేదీల్లో వైభవంగా జరుగనున్నది లంబసింగి గ్రామంలో శ్రీశ్రీ రాకాశమ్మ జాతర మహోత్సవం ఈ ఏడాది జూన్ 1, 2, 3 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు ప్రకటించారు. ఈ సందర్భంగా జాతర మహోత్సవం పోస్టర్‌ను గ్రామ పెద్దలు విడుదల చేశారు. ఈ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, శ్రీశ్రీ రాకాశమ్మ అమ్మవారి దర్శనం చేసుకోవాలని వారు కోరారు.గ్రామ పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం, జాతర నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, దర్శన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలు మరియు ఇతర అవసరమైన సదుపాయాలను సిద్ధం చేస్తున్నారు. ఈ జాతరలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు.శ్రీశ్రీ రాకాశమ్మ అమ్మవారి జాతర లంబసింగి గ్రామంలో సంప్రదాయ వైభవంతో జరుగుతూ, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది. ఈ మహోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని గ్రామ పెద్దలు భక్తులను ఆహ్వానించారు.ఈ జాతర సందర్భంగా గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి సంగీత కచేరీలు, అన్నదానం వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు

# రామాపురం మండల టిడిపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్





రామాపురం జనసముద్రం న్యూస్ మే 27

కడపలో జరగబోయే మహానాడు కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గం నుంచి 60 వేల మంది పైనే మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో పాల్గొని విజయవంత చేయాలని, మొట్టమొదటిసారిగా పసుపు పండుగ కడప జిల్లాలో జరగడం మన అదృష్టమని అధిష్టానం మన పైన ఉంచినటువంటి నమ్మకాన్ని ఎక్కువమంది కార్యక్రమానికి హాజరై మీ మంత్రి కి మరింత పేరు తీసుకురావాలని రామాపురం టిడిపి ముఖ్య మండల నాయకులకు సూచనలు ఇచ్చిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

# జూన్ 2న జరగనున్న మాచర్ల మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

జనసముద్రంన్యూస్, మాచర్ల ,మే 27, పల్నాడు జిల్లా:

02-06-2025 అనగా సోమవారం ఉదయం 11 గంటలకు మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ "చైర్ పర్సన్ మరియు వైస్ చైర్‌పర్సన్"పదవులకొరకుఎన్నిక నిర్వహించబడుచున్నది. సదరు ఎన్నిక జిల్లా కలెక్టర్, పల్నాడు వారి ఆదేశముల మేరకు ప్రిసైడింగ్ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి,గురజాల వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని మాచర్ల పురపాలక కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు తెలియజేశారు




# కడప మహానాడు కార్యక్రమానికి విచ్చేయుచున్న నాయకులు, కార్యకర్తల కి స్వాగతం సుస్వాగతం : కంభంపాటి అనిల్

జనసముద్రంన్యూస్, మే 27, పల్నాడు జిల్లా, మాచర్ల

ఈనెల 27, 28,29 తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గం నుంచి విచ్చేయుచున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాచర్ల తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి మరియు వాసవి సేవాదళ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కంభంపాటి అనిల్ కుమార్ స్వాగతం - సుస్వాగతం తెలియజేశారు.





# కడప మహానాడు కార్యక్రమానికి విచ్చేయుచున్న నాయకులు, కార్యకర్తల కి స్వాగతం - సుస్వాగతం

జనసముద్రంన్యూస్, మే 27, పల్నాడు జిల్లా, మాచర్ల

ఈనెల 27, 28,29 తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గం నుంచి విచ్చేయుచున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు స్వాగతం - సుస్వాగతం తెలియజేశారు.

# ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలకు స్థానిక ఎమ్మార్వో నీ ఆహ్వానించిన ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ మాచర్ల.

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 27.

జూన్ 1న జరగనున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సినీ పాటల కార్యక్రమానికి స్థానిక మాచర్ల ఎమ్మార్వో నీ ఆహ్వానించిన ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ మాచర్ల సభ్యులు. కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకుని కార్యక్రమంలో పాలు పంచుకుంటాను అని తెలిపిన మాచర్ల ఎమ్మార్వో , వారికి ధన్యవాదాలు తెలిపిన పరిషత్ సభ్యులు.





# మాచర్ల తాసిల్దార్ మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్.

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 27.

సోమవారం నాడు మాచర్ల ఎమ్మార్వో ఆఫీస్ నందు మాచర్ల మున్సిపల్ చైర్మన్ మదర్ సాహెబ్ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మార్వో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. వారు పలు సమస్యలపై చర్చించడం జరిగింది. కలిసి పనిచేసి మాచర్ల పట్టణాన్ని అభివృద్ధిలోకి తీసుకురావడం ధ్యేయంగా పని చేయాలి అని ఇరువురు అభిప్రాయపడ్డారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## గాన గంధర్వుడు కి స్వరనీరాజనం

## బాలసుబ్రమణ్యం కళాపరిషత్ అధ్యక్షుడు శ్రీరామమూర్తి

**- ఎస్పీ బాలసుబ్రమణ్యం 79 వ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీ. ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు.**



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 27.

గాన గంధర్వుడు డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం 79 వ జయంతి సందర్భంగా జూన్ 1 న డా. ఎస్పీ బాల సుబ్రమణ్యం కళాపరిషత్ మాచర్ల వారి ఆధ్వర్యంలో తెలుగు సినిమా పాటలను నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు శ్రీరామమూర్తి ది 26.05.2025 నాడు సవేరా లాడ్జి సమీపంలో ఉన్న మెడికల్ అసోసియేషన్ భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి రానున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. పాటల పోటీ తెలుగు రెండు రాష్ట్రాలలోని గాయని గాయకులు పాల్గొంటారు. పాల్గొనుటకు ఎటువంటి ప్రవేశ రుసుము లేదు అని పోటీలను నిర్వహిస్తున్న పరిషత్ సభ్యులు తెలిపారు. గల పరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ జూన్ 1 న ఉదయం 9 గంటలకు ఎంపిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని, అందులో 25 మంది గాయనీ గాయకులను ముగ్గురు జడ్జెస్ఎంపికచేసి,ఎంపికైనవారినిఆరోజుసాయంత్రంఏడు గంటలకు వారితో పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తారు.
ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు మాట్లాడుతూ విజేతలకు బహుమతుల కార్యక్రమం నిర్వహిస్తారు అని తెలిపారు. మొదటి బహుమతిగా రూ 10000, రెండవ బహుమతిగా రూ 7000, మూడవ బహుమతిగా రూ 5000, నాలుగో బహుమతిగా రూ 4000, ఐదవ బహుమతిగారూ3000నగదుబహుమతులనుఅందజేయడం జరుగుతుంది. అదేవిధంగా మరో 20 మందికి ఒక్కొక్కరికిరూ1000,చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుంది ని తెలిపారు.
ఈ కార్యక్రమానికి కళాభి నులు కళాపోషకులు సంగీత ప్రియులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పరిషత్ సభ్యులు కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శేషగిరి రాజు, సహాయ కార్యదర్శిశ్రీనివాస్‌రెడ్డి,ఆర్గనైజర్‌సెక్రెటరీ చెన్నకేశవరావు, తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి సంబంధించి పూర్తి వివరాల కొరకు సంప్రదించవలసిన నెంబరు.
9505453457,9573786029,9866537346.

## మాచర్ల నియోజకవర్గం నుంచి కడప మహానాడు కి వెళ్ళే వారికి పార్కింగ్ వివరాలు




జనసముద్రంన్యూస్, మే 27, పల్నాడు జిల్లా, మాచర్ల:

మాచర్ల నియోజకవర్గ మహానాడు ఆహ్వానితులకు వసతి మరియు పార్కింగ్ వివరాలు: కమలాపురం నియోజకవర్గంలో కడప కృష్ణాపురం లో గెస్ట్ హౌస్ / హాస్టల్ / ఇన్సిట్యూషన్ పేరు –నారాయణస్కూల్‌హాస్టల్,G+3,వసతిలొకేషన్ https://stiny.in/TDPSMS/Mnd11, సంప్రదించండి: రామ్మోహన్– 9912343320 , మరియు పార్కింగ్ లొకేషన్ – https://stiny.in/TDPSMS/MndP1 పార్కింగ్ కొరకు సంప్రదించండి: ఎన్ సల్మాన్ 9951505637 , మొత్తం వివరాలు కొరకు సంప్రదించండి– పోలి సాయి 9063006252.

## బునాధి కాలువలు నిధులు మంజూరు...

## కాల్వల,ను మరమ్మతులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం





జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

పిలాయిపల్లి కాలువను పెద్దగూడెం చానల్ నుండి జగత్పల్లి, నారాయణగిరి వరకు అధికారులతో పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాలువ మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు.
భువనగిరి నియోజకవర్గంలోని పిలాయిపల్లి, ధర్మారెడ్డి, బునాదిగాని కాలువలకు 500కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు..
టెండరింగ్‌కూడజరిగి పనులు కూడా మొదలయ్యాయని అని అన్నారు..
సీయం రేవంత్ రెడ్డి , మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మన సమస్యలను అర్థం చేసుకొని మొట్టమొదటి సారి 500కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.
కాల్వ పూర్తి కావడానికి రైతులు సహకరించాలని కోరారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

## పొనకల్ పట్టణ కేంద్రంలో ఘనంగా పోచమ్మ బోనాలు



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే 27

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం పొనకల్ పట్టణ కేంద్రంలో పొనకల్ పోచమ్మ బోనాలను ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వెనకాలోని సుందరయ్య నగర్ కాలనీవాసులు రెండు కిలోమీటర్ల మేర కాళీ నడకన పిల్లాలు పెద్దలు ఆడ మగ పట్టణ ప్రజలు అందరూ కలిసి బోనాలు ఎత్తుకొని పాత పొనకల్ పోచమ్మ గుడి వద్దకు వెళ్లి దేవతకు ధూప దీప నైవేద్యాలతో అంగరంగ వైభవంగా బోనాల పండుగను నిర్వహించారు.

## పొంగులేటి ని కలసి న సురేష్ నాయక్



జనసముద్రం న్యూస్, ఉమ్మడిఖమ్మం జిల్లా ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,నీకలిసి పలు సమస్యలను పరిష్కరించాలని భూక్యా సురేష్ నాయక్ కోరారు. సోమవారం బంజారా హిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,నీ మర్యాదపూర్వకంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. కలిశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎదులాపురం మున్సిపాలిటీ ఖమ్మం రూరల్ మండలం లోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తేగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న మంత్రి కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, ధన్యవాదాలు తెలియజేశారు.

## మహానాడు ను విజయవంతం చేద్దాం,

**- కడపలో మొట్టమొదటి సారిగా తెలుగుదేశం శ్రేణులతో అందరం కలిసి పసుపు పండగను జరుపుకుందాం**
**- పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్**





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 27

లక్కిరెడ్డిపల్లి మండలం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు పల్నాడు జిల్లా అధ్యక్షులు మరియు రాయచోటి నియోజకవర్గం మహానాడు పరిశీలకులు డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్ లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 27, 28,29 తేదీల్లో కడప పట్టణం,చింతకొమ్మదిన్నె మండలం, పబ్బాపురం సమీపంలో నిర్వహించే మహానాడుకు తెలుగు తమ్ముళ్లు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొనాలని రాయలసీమలో జరిగే తొలి మహానాడు సభలను రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని తెలిపారు. పసుపు పండగకు రాష్ట్ర నలమూలల నుండి సుమారుగా 10 లక్షల మంది తెలుగు తమ్ముళ్లు హాజరవుతారని తెలిపారు. ప్రతి గ్రామం నుండి మహానాడు కు వెళ్లే తెలుగు తమ్ముళ్ల కోసం రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రాయచోటి నియోజకవర్గం నుంచి పసుపు పండుగకి వెళ్లే కార్యకర్తలకు,ప్రజలకు, టతెలుగు కుటుంబ సభ్యులకు గువ్వల చెరువు యందు రాష్ట్ర రవాణా, యువజన%డ% క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు అతను సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భోజన ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి వాహనాల్లో వచ్చే వాహనదారులకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అక్కడే వాహనాలు పార్కు చేయాలని తెలియజేశారు. లక్కిరెడ్డిపల్లి మండలం నుండి పసుపు పండగకి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ ఆధ్వర్యంలో పదివేల మంది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనాలని తెలియజేశారు.
బస్సుల్లో, మరియు బైకుల్లో ప్రైవేటు వాహనాల్లో వచ్చేటటువంటి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించాడు ఈ కార్యక్రమంలో మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ పాటు, రాయచోటి తెలుగుదేశం పార్టీ పరిశీలకులు వెంగళరావు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, షేక్ ఆరిఫ్,రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జయ రాములు, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, దేవానంద రెడ్డి,సుధీర్,సిద్ధకవెంకటరామిరెడ్డి,రామాంజనేయులు, కావలిఆంజనేయులు,గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు, డీలర్ అన్వర్,మసూద్, బి.కదిరప్ప నాయుడు, రిజ్వాన్, ముక్తార్ అహ్మద్,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మండిపల్లి అభిమానులు పాల్గొన్నారు

## కడపలో తొలిసారిగా జరిగే టీడీపీ రాష్ట్రమహానాడుకు పెద్ద ఎత్తున తరలి రండి

**- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజవర్గ కార్యకర్తలకు పిలుపు.**
**- కడప మహానాడుకు క్షేమంగా రండి.... తిరిగి ఇంటికి క్షేమంగా చేరుకోండి.**
**- ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**




పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,మే 26:

కడపలో తొలిసారిగా ఈనెల 27, 28, 29 న జరిగే టిడిపి రాష్ట్ర మహానాడు పండుగకు టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు నియోజవర్గ టీడీపీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.ఈనెల 29న రాష్ట్ర మహానాడు పండుగకు లక్షలాదిమంది కార్యకర్తలు పుట్టపర్తి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలిరావాలని అందుకు అవసరమయ్యే వాహనాల ఏర్పాట్లను నియోజకవర్గంలోని ఆయా మండల నాయకులు కార్యకర్తలతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా చర్చించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహానాడు పండుగను ఘనంగా జరుపు కుంటున్నామని తెలిపారు.
ఈసారి తొలిసారిగా రాయలసీమలోని కడపలో కనీవినీ ఎరుగని రీతిలో ఈనెల 27, 28 ,29 తేదీల్లో రాష్ట్ర టీడీపీ మహానాడు పండుగను అత్యంత ఘనంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. చివర రోజైనా 29 న మహానాడులో కార్యకర్తలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పుట్టపర్తి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలుతరలిరావాలనికోరారు.
నియోజకవర్గంలోని పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం నల్లమాడ ఓడి చెరువు అమడ గూరు,పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు కార్యకర్తలు రాష్ట్ర మహానాడు కు హాజరయ్యేందుకు ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాలకు వేర్వేరుగా బస్సులు ఏర్పాటు చేసి వారికి ఆహారం, నీరు,తో పాటు మహానాడు వద్ద బస చేయడానికి వసతి సౌకర్యాలు కూడా కల్పించినట్లు మాజీ మంత్రి తెలిపారు.రాష్ట్ర మహానాడుకు నియోజకవర్గం నుంచి హాజరయ్యే కార్యకర్తలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరినీ సమన్వయం చేసుకొనే విధంగా ఆయా మండల పార్టీ కన్వీనర్లు ,సీనియర్ నాయకులతో పాటు మండలాల వారిగా పుట్టపర్తిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కోఆర్డినేటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. నియోజకవర్గం నుంచి కడప మహానాడుకు హాజరయ్యే టిడిపి కార్యకర్తలు వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో ఎంతో సురక్షితంగా రాష్ట్ర మహానాడు పండుగకు హాజరై తిరిగి ఇంటికి ఎంతో క్షేమంగా చేరాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు కార్యకర్తలకు సూచించారు.అనంతరం సోమవారం సాయంత్రం 4 గంటలకు అనంతపురం నుంచి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కడప లో నిర్వహించే రాష్ట్ర మహానాడుకు తరలి వెళ్లారు.

## వైభవంగా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్క, నాయకునికి కార్యకర్తకి, అభిమానికి ధన్యవాదాలు: ఆర్ రమేష్ కుమార్ రెడ్డి





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 27:

లక్కిరెడ్డిపల్లి లో స్థానికంగా ఉన్న వైయస్సార్సీపి అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి నివాసంలో ఘనంగా ఆయన పుట్టినరోజు వేడుకలు జరిగాయి రాయచోటి నియోజకవర్గం నలుమూలల నుంచి అభిమానులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, పార్టీలకుఅతీతంగానాయకులుఆయనకుపుష్పగుచ్చాలతో, వందల సంఖ్యలో కేకులు తీసుకుని వచ్చి ఆయనతో కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఆర్ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి చరవాణిలోనూ, ప్రత్యక్షంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికిపేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చెప్పారు

## ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కమిషనర్,కమిషనర్లకు కు సత్కారం

**-గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తాం**
**-ఆసక్తి గల యువతీ యువకులకు అరుదైన అవకాశం**
**-సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్**





జనసముద్రం న్యూస్ మే 27: డిండి :-

హైదరాబాదులోని సమాచార హక్కుచట్టం భవన్ లో ఆర్టిఐ రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్,సమాచార కమిషనర్లను సోమవారం సమాచార హక్కు చట్టం రక్షణ సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీవీ శ్రీనివాసరావు,దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, మొహ్సినా పర్వీన్,వైష్ణవి లను రక్షణ సమితి సభ్యులు శాలువాతో సత్కరించి, మెమెంటోళ్లు అందజేసి,అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా(గుండ్లపల్లి) డిండి మండలానికి చెందిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార ప్రధాన కమిషనర్, సమాచార కమిషనర్లతో చర్చలు జరిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలలో సమాచార హక్కు చట్టం గురించి మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని,ప్రశ్నించే అధికారంప్రతిమానవునిహక్కుఅని, ప్రభుత్వాధికారులు ప్రజలకు మరింత చేరువగా పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాలలో తాండాలలో సమాచార హక్కు చట్టంపై రానున్న రోజుల్లో అవగాహన సదస్సులు మరింత చేరువయ్య దిశగా ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ప్రజల కోసం ఎల్లప్పుడు తోడ్పడుతుందని ప్రజలకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించే దిశగా చట్టం పనిచేస్తుందని ఆయన అన్నారు.
అంతేకాకుండా సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో ఆసక్తి కలిగిన విద్యావంతులు సామాజిక స్పృహ కలిగిన వారు పనిచేయడానికి ఈ సందర్భంగాఆహ్వానిస్తున్నామని వారు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి అజీమ్,రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# 90 శాతం సబ్సిడీపై అన్ని రకాల విత్తనాలను సన్న,చిన్న కారు రైతులకు ఇవ్వాలని

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులచే ధర్నా

జనసముద్రంన్యూస్,మే26,
నర్సరావుపేట, పల్నాడు జిల్లా :

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద తాళ్లూరి బాబురావు అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ సన్న చిన్న కారు రైతులకు 90 శాతం సబ్సిడీపై రైతులకు కావాల్సిన అన్ని రకాల విత్తనాలు ఆర్బికే కేంద్రాల ద్వారా రైతులకు ఇవ్వాలని. అదేవిధంగా సూక్ష్మ నీటి సేద్యపు పరికరాలు పైపులు స్పిన్నర్లు సబ్సిడీపై రైతులకు ఇవ్వాలని అదేవిధంగా రెండు లక్షల లోపు ఉన్న రైతు రుణాలన్నీ ఏకకాలంలో రద్దు చేయాలని 60 సంవత్సరాలు నిండిన రైతులకు పదివేల పెన్షన్ భార్యాభర్త ఇద్దరికీ ఇవ్వాలని, జిల్లాలో జిపిఐ పొగాకు కంపెనీ రైతులకు బాండ్లు జారీ చేసి రైతుల వద్ద నుండి మూడు నెలలుగా పొగాకును





కొనకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని వెంటనే జిపిఐకంపెనీ మీద చర్యలు తీసుకొని రైతులు వద్ద పొగాకును కొనే విధంగా చూడాలని మిర్చి రైతులకు కనీస మద్దతు ధర 15,000రూ.లు ప్రకటించాలని షరతులు లేకుండా రైతులు వద్ద ఉన్న కందులు కొనుగోలు చేయాలని అనేక అంశాలపై కలెక్టర్ తో మాట్లాడి ఆయనకు అర్జీ ఇవ్వటం జరిగిందని

ఈ సందర్భంగా రాము రైతులకు వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరు బాబురావు, కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు మేకపోతు శ్రీనివాసరెడ్డి, లక్షాధికారి, రోడ్డ అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణరాజు, అప్పరాజు, పవన్ కుమార్, మల్లిఖార్జునరావు, రాయబారం వందనం ,మహిళా రైతులు లక్ష్మి ,రమాదేవి,కుమారి, రాఘవమ్మ, అనంతమ్మ, ఇమాంబి, రాజమ్మ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రముఖ విద్యావేత్త రాజకీయవేత్త వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు

## దివంగత దరిపల్లి అనంతరాములు గారి ఘన నివాళి

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

స్వర్గీయ దరిపల్లి అనంతరాములు గారి 4 వ వర్ధంతి సందర్భంగా వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అనంతా రం లో దరిపల్లి అనంత రాములు గారి చిత్రపటానికి నివాళులర్పించిన వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్.

ఈ సందర్భంగా దరిపల్లి నవీన్ కుమార్ మరియు దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ,వాత్సల్య కాలేజీ అఫ్ ఫార్మసీ, వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, వాత్సల్య కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్, కృషి ఐటిఐ, శ్రీ వాగ్దేవి జూనియర్& ఒకేషనల్ కళాశాల, శ్రీ సాయి కృప డిగ్రీ & పిజి కళాశాల, భువనగిరి, దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజి, ఖమ్మం, వాణి ఐ.టి.ఐ., ఖమ్మం, గౌతమ బుద్ధ మైనారిటీ ఐ.టి.ఐ, ఇల్లందు భద్రాద్రి కొత్తగూడెంజిల్లాల యందు మొదలగు కళాశాలల., విద్యాసంస్థల ఫౌండర్....

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి నల్లగొండ మరియు ఖమ్మం జిల్లాలలో ఎన్నో విద్యాసంస్థలు నెలకొల్పి లక్షకు పైగా విద్యార్థులను తీర్చి దిద్దారు. ఎందరో విద్యార్థులకు ఉపాధిని కల్పించారు. తమ విద్యాసంస్థలలో ఎంతోమంది బోధన, బోధనేతర సిబ్బందికి ఉపాధి ఇచ్చాడు. అంతేకాక, ఉమ్మడి





ఖమ్మం జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ గా మరియు బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా బిసిల అభ్యున్నతికి యెనలేని సేవ చేశారు. శాలివాహన కుమ్మర్ల ఉమ్మడి రాష్ట్రల అధ్యక్షుడిగా కుమ్మరుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. ఉమ్మడి రాష్ట్రల ప్రయివేట్ ఇంజనీరింగ్ కాలేజీల మరియు ప్రయివేట్ ఐ.టి.ఐల ప్రెసిడెంట్ గా వ్యహరిస్తూ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కష్టపడి ఎన్నో పనులు పూర్తి చేసినారు. ఇలా చెప్పుకుంటూపోతే... ఇంకా ఎన్నో, ఎన్నెన్నో... అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ బీవీ రెడ్డి, వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి సురేష్ , కృషి ఐటీఐ ప్రిన్సిపల్ నామోజి రమేష్, శ్రీ వాగ్దేవి జూనియర్ & ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ కొలను శ్రావణ్ రెడ్డి, శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్, వాత్సల్య ఫార్మసీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీధర్ బాబు అధ్యాపకులు వెంకటేష్, సునీల్, శ్యామ్, మోయిన్, రాంబాబు నాన్ టీచింగ్ స్టాఫ్ గోపాలకృష్ణ, శంకర్, కల్పన, స్వాపిక, కావ్య మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని దరిపల్లి అనంత రాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం.ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య

కామేపల్లి మండలం జనసముద్రం మే 26:

పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయమని పేద ప్రజలకు అండగా ఉంటామని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు.

సోమవారం కామేపల్లి రైతు వేదికలో , సీఎం సహాయ నిధి రిలీఫ్ ఫండ్ చెక్కులను, కళ్యాణ లక్ష్మి చెక్కులు, శాసనసభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళ తీయించారని అందిన కాడికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు దోచుకుని తిన్నారని ఆరోపించారు.

ఇది చాలదన్నట్లు ప్రభుత్వంపై అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు కుంభకోణాల్లో కూరకు పోయారని వారిని ఎవరు కాపాడలేరని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు.





బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకం రూపొందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి.డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఏవో తారా దేవి , ఎస్సై సాయి కుమార్, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం. కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గబ్రూ నాయక్, బావ్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులునల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సత్య నారాయణ,ఆర్ గోపిరెడ్డి, చల్లా మల్లయ్య. యువజన కాంగ్రెస్ నాయకులు దొడ్ల వేణు . జక్కంపూడి వెంకటేశ్వర్లు. గుగులోతు రవితదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ఖమ్మం రూరల్ రిజిస్టర్..!

- తల్లంపాడు గ్రామానికి చెందిన రైతు దగ్గర డబ్బులు డిమాండ్
- 30,000 రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం
- ప్రైవేట్ వ్యక్తుల ద్వారా లావాదేవీలు ఎన్నో..?

జనసముద్రం న్యూస్,ఉమ్మడి
ఖమ్మంజిల్లాబ్యూరో చీఫ్:

ఖమ్మం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఒక్కో పనికి ఒక్కో రేటుగా డబ్బులను ప్రవేట్ వ్యక్తులే నిర్ణయిస్తారు.

ఈనేపథ్యంలోనేఅవినీతిఅక్రమాలకుపాల్పడుతున్నట్లు ప్రముఖంగా కొన్ని పత్రికల ద్వారా వార్త కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే..! అయినప్పటికీ పలు విచారణలు ఎదుర్కొన్న కానీ పనితీరులో మాత్రం ఎటువంటి మార్పు లేకపోవడంతో లంచం సమర్పించుకోలేక కొందరు రైతులు, వ్యాపారులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. పూర్తి వివరాల్లోకి వెళితే ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందని పలువురు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన రైతు గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కోసం డాక్యుమెంట్ రైటర్ తో సంబంధిత పత్రాలు తయారు చేసుకున్న తర్వాత సదరు సబ్ రిజిస్టర్ అరుణ బాధిత రైతు నుండి 50 వేల రూపాయలను లంచంగా డిమాండ్ చేయడంతో కుదిరిన లావాదేవీల మేరకు 30 వేల రూపాయలను సోమవారం అందజేస్తుండగా ఏసీబీ డీఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ శాఖశక్యంగా మెరుపు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

డాక్యుమెంట్రైటర్ పుచ్చకాయల వెంకటేశ్వరరావును కూడాఅదుపులోకి తీసుకొని రిజిస్టర్ కార్యాలయంలో సోదాలు నిర్వహించడంతో ఖమ్మం జిల్లాలో



సంచలనంగా మారింది. కాగా కార్యాలయం పనిచేసే రోజులలో ప్రైవేటు వ్యక్తుల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తూ నిత్యం బిజీ బిజీగా ఉంటారని పలువురు ఆరోపిస్తున్నారు.

# బెల్లి లలిత చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
(మే.26)జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలో తెలంగాణ గానకోకిల బెల్లి లలిత వర్ధంతి సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి,పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్.

ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,బెల్లి లలిత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అమనగల్ లో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలి






జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్:

అమనగల్ పట్టణంలో ఆపరేషన్ సిందూర్తో భారత సైన్యం చూపెట్టిన పరాక్రమాన్ని, ధైర్య సాహసాలను కీర్తిస్తూ.. భారత సైనిక చర్య విజయానికి మద్దతుగా.

ఆమనగల్ పట్టణంలో నిర్వహించబడిన 'తిరంగా యాత్ర'లో ముఖ్యఅతిథిగా బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు.తల్లోజు ఆచారి.మాట్లాడుతూ. అమరులైన జవాన్లకు నివాళులు అర్పించారు.త్రివిధ దళాలకు ప్రజలు యువజన నాయకులు స్వచ్ఛంద సంస్థ సంఘాలు భారతీయులు అందరు కలిసి జై భారత్ నినాదాలను చేస్తూ దేశభక్తిని చాటుతూ గౌరవ వందనాలను తెలియజేస్తూ పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మరణించిన కుటుంబాలకు భారత వీర జవాన్లకు శ్రద్ధాంజలి ఘటిస్తూ పాకిస్తాన్ ఉగ్రవాదులను తరిమికొట్టిన శత్రు రాజ్యం స్థావరాలను నాశనం చేసిన భారత త్రివిధ దళాలకు సైనికులకు సంఘీభావం తెలిపారు జాతీయ జెండాలతో ఘనంగా తిరంగా ర్యాలి నిర్వాహించారు

మనం దేశం కోసం సైనికుల కోసం అందరం భారతియులందరం కలిసి కట్టుగా ఉండాలని సైనికల సేవ సైనిక దళాలు చేసిన పోరాటాలు ఉద్యమ స్పూర్తిని గుర్తుచేసారు..

ఈ యాత్రలో మాజి జడ్పిటిసి కండె హరిప్రసాద్. మాజి చైర్మన్ రాంపాల్ నాయక్. మాజి వైస్ చైర్మన్ దుర్గయ్య. కౌన్సిలర్స్. ప్రజా సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గొల్లవాగు ప్రాజెక్టు సందర్శన, గొల్లవాగు ప్రాజెక్టును పదేళ్లు పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వం, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి,

జనసముద్రం న్యూస్ భీమారం మే 26:

భీమారం మండల కేంద్రంలోని గొల్లవాగు ప్రాజెక్టును సోమవారం రోజున చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జల యజ్ఞం పేరిట బీడు భూములను సస్యశ్యామలం చేయడానికి అనేక ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందని, ఆనాడు చెన్నూరు ఎమ్మెల్యేగా , మంత్రిగా ఉన్న గడ్డం వినోద్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా గడ్డం వెంకటస్వామి, అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి 83 కోట్ల రూపాయలతో భీమారం వద్దా గొల్లవాగు ప్రాజెక్టును నిర్మించడం జరిగిందని,

ఈ ప్రాజెక్టు ద్వారా భీమారం, చెన్నూరు మండలాలలో సుమారుగా 9,500 ఎకరాలకు బీడు భూములకునీరు



అందించే విధంగా నిర్మించడం జరిగిందని, గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టుల నిర్వహణ పట్టించుకోకపోవడంతో సమస్యలు ఏర్పడ్డాయని త్వరలో సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేకుర్తి సత్యనారాయణ రెడ్డి, పోడేటి రవి, మోహన్ రెడ్డి, జరుపుల రాజ్ కుమార్, గుండు తిరుపతి, అలకాటి తిరుపతి, కొత్త సత్తిరెడ్డి, దర్శనాల రమేష్, పాల్గొన్నారు

# ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం:

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి:





జనసముద్రం న్యూస్ జైపూర్ మే 26:

తెలంగాణ రాష్ట్రంలో చెన్నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉండే విధంగా కృషి చేస్తున్నట్టు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్ స్వామి అన్నారు,

సోమవారం రోజున రెండు కోట్ల రూపాయలతో జైపూర్ మండలంలోని నర్వ, నుండి మిట్టపల్లి గ్రామం నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు, చెన్నూరుఎమ్మెల్యేగడ్డంవివేక్వెంకటస్వామి ,మాట్లాడుతూ నియోజకవర్గం లోని మూడు మున్సిపాలిటీలు, ఐదు మండలాలలో పెద్ద ఎత్తున సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, రోడ్డు సౌకర్యాలను కల్పిస్తున్నట్టు ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అరుణాచలేశ్వరుడిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా తిరుణమలై లోని అరుణాచలంలో గిరి ప్రదక్షిణ అనంతరం శివాలయంలో అగ్నిలింగమైన అరుణాచలేశ్వరుడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య -అనిత కుటుంబ సమేతంగా సోమవారం రోజు ఉదయం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## వేగంగా పనులు అభివృద్ధిపూర్తి చేయాలి: అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే

**జన సముద్రం న్యూస్ జైపూర్ మే 26:**

చెన్నూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్ణిత సమయంలో పూర్తి చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు, సోమవారం రోజున జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ

చెన్నూరు నియోజకవర్గం లోని ఐదు మండలాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అధికారులకు తెలియజేశారు, మంచిర్యాల





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధికార్యక్రమాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు, అధికారులు సమిష్టిగా పని చేస్తే పనులు తొందరగా పూర్తవుతాయని తద్వారా ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని అధికారులు అందరూ బాధ్యతగా తమ విధులు నిర్వహించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాలజిల్లా అటవీ అధికారి శివ్‌ఆశిష్‌సింగ్,ఎంపీడీవోలు, రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సమస్యలు ఫిర్యాదులు

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

బాలసదనం సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి 40 విజ్ఞప్తులు ఫిర్యాదులు స్వీకరించారు.

అందులో కొన్ని ఇలా ఉన్నాయి.

భువనగిరి జిల్లాకు చెందిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు అందిస్తూ జిల్లాలో ఉన్న బాలసదనం మన సమస్యలతో అస్తవ్యస్తంగా ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తిని అందించారు.

బీబీనగర్ మండలం మహాదేవపూర్ కు చెందిన వేణుగోపాల స్వామి టెంపుల్ చైర్మన్ శివారెడ్డి దరఖాస్తు అందిస్తూ... ఈ ఆలయం అత్యంత పురాతనమైనదని భక్తుల రాకకు కెమికల్ కంపెనీ విడుదల చేసే నీరు, గాలి అసౌకర్యం కలిగిస్తున్నాయని తగు చర్యలు తీసుకోవాలని ఆలయ చైర్మన్ శివారెడ్డి తో పాటు ప్రభాకర్, స్వామి రెడ్డి, ఆంజనేయులు, పద్మా రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అఖిల్, రాములు విజ్ఞాపన అందజేశారు.

మోట కొండూరు మండలం సింగారం గ్రామానికి చెందిన పన్నాల అనూష దరఖాస్తు అందిస్తూ సర్వే నెంబర్ 215/1, 215/5, 212/1, 214/1, 214/4 లలో 14 ఎకరాల భూమి ఉందని, సర్వే కొరకు చాలానా కూడా కట్టి నాలుగు సంవత్సరంల అయిందని ఆయన ఇప్పటివరకు సర్వే చేయడానికి రావడం లేదన్నారు.

పోచంపల్లి మండలం జిబ్లగ్ పల్లి కి చెందిన సయ్యద్



సుల్తానా భర్త చాంద్ పాషా తన దరఖాస్తు అందిస్తూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినా ముగ్గు పోయడానికి రాలేదని తమకు కారణాలు తెలియవని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డుకు చెందిన ఎద్ల నరసమ్మ దరఖాస్తు అందిస్తూ తనకు అర్హత ఉన్న ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ......

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పర్యవేక్షించాలని, వెంటనే సమాధానం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పీ సీఈవో శోభారాణి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని సునంద, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లి లలితక్క గారి విగ్రహం భువనగిరి మరియు ట్యాంక్ బండ్ పై పెట్టాలి

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

ప్రజాసంఘాల అద్వర్యం లో ఘనంగా తెలంగాణ మలిదశ ఉద్యమ గానకోకిల బెల్లి లలితక్క గారి 26వ వర్ధంతి నిర్వహించారు.

ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమం లో తన ఆట పాటలతో తెలంగాణ భావజాలన్నీ ఊరురా వ్యాప్తి చేసి ప్రజలని చైతన్య పరచి,తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ప్రాణాలు అర్పించి లేడి గద్దర్ గా తెలంగాణ గాన కోకిలగా మనందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మన బెల్లి లలితక్కని స్మరించుకున్నాము. ఆమె ఆట, పాట, పోరాటం, త్యాగం మనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే రాష్ట్రంలో గుట్కా సారా నిషేధించాలని అప్పుడే ఆ ఆత్మ శాంతి చేకూర్చాలనీ ఉందని అలాగే భువనగిరి లో మరియు ట్యాంక్ బండిపై విగ్రహం పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,





లలితక్క కుమారుడు సూర్య ప్రకాష్, పైళ్ల శేఖర్ రెడ్డి, క్యామ మల్లేష్, పోతం శెట్టి వెంకటేశ్వర్లు,బీరు మల్లయ్య,రాజారాం యాదవ్, కొనపురి కవిత, మేక లలిత,తంగలపల్లి రవి,బెల్లి చంద్రశేఖర్,ప్రమోద్, బట్టు రాంచంద్రయ్య,కిరణ్, వాసు కే యాదవ్, వెన్నెల, బత్తుల సిదేశ్వర్, బోనగిరి శ్రీనివాస్,పుట్ట వీరేష్,గుండెబోయినసురేష్,నక్కలచిరంజీవి, మహేష్ యాదవ్ పవన్,అయోధ్య రచ్చ శ్రీను అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద భీమా

- దేశ చరిత్రలోనే ఓ రికార్డు
- ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం పడుతుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**జనసముద్రంన్యూస్,**
**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్:**

విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్ లో ఎన్పీడీసీఎల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు తో పాటు విద్యుత్ శాఖలో రమేష్ శ్రీమతికికారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యం అయ్యింది అన్నారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యం అయింది అన్నారు. ప్రమాద బీమా మరియు కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు , మానవీయ కోణానికి అద్దం పడుతుంది అన్నారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుంది అన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ









సీఎం కోరారు.

ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన ఎన్పీడీసీఎల్‌సీ ఎండీ వరుణ్‌రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డివిద్యుత్తు,బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలుపుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



- పిడుగుపాటుతో జోడెద్దులు మృతిచెందగా
- రైతుకు 64 వేలు పరిహారం చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేశెట్టి వీరమల్లయ్య అనే రైతుకు చెందిన రెండు ఎడ్లు రెండు రోజుల క్రితం పిడుగు పడడంతో మృతి చెందాయి. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాదులో ఉన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్నారు. వెంటనే ఫోన్ ద్వారా బాధిత రైతు దేశెట్టి వీరమల్లయ్యతో ఫోనులో మాట్లాడారు. బాధిత రైతుకుగా అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు.

సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి పరిహారం అందజేయడానికి చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ అనుపమ కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సంఘటన స్థలానికి వెళ్లిన తాసిల్దార్ అనుపమ నివేదికను తయారుచేసి పంపించారు. ఈ మేరకు రూ. 64 వేల రూపాయల పరిహారం మంజూరు కాగా సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా బాధితుడు వీర మల్లయ్య ఇంటికి వెళ్లి పరిహారం చెక్కును అందజేశారు. పిడుగుపాటుతో ఎడ్లు మరణించి నష్టపోయిన తనకు భరోసా ఇచ్చి, ఇచ్చిన హామీ మేరకు పరిహారం చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బాధిత రైతు వీర మల్లయ్య కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో అనుపమ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సత్తు కనుకయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల భాస్కర్, వంగల శ్రీనివాస్, పానుగంటి సత్యం, తదితరులు పాల్గొన్నారు

## పాత పాల్వంచలో ఘనంగా నారాయణమ్మ నాలుగో వర్ధంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి :**

పాత పాల్వంచలో ఘనంగా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల మాతృమూర్తి నారాయణమ్మ 4 వ వర్ధంతి కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకున్నారు

వేడుకలో పాల్గొన్న డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాలశ్రీనివాసరావుమాతృమూర్తికొత్వాలనారాయణమ్మ 4 వ వర్ధంతిని కుటుంబ సభ్యులతొ కలసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

సోమవారం పాత పాల్వంచ లోని మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ,గృహంలో ఏర్పాటు చేసిన సంవత్సరీకం కార్యక్రమంలో కొత్వాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో నారాయణమ్మ కుమారులు కొత్వాల సత్యనారాయణ,కొత్వాలశ్రీనివాసరావు,కొత్వాలఉమామపే



ాశ్వరరావు, అల్లుళ్లు దోర్నాల పాపారావు, పరిటాల విష్ణు మూర్తి, కుమార్తెలు, కోడళ్ళు, మనుమలు, మనమరాల్లు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై ఆకస్మిక దాడి

**జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట మే 26: :**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పేకాట స్థావరంపై సోమవారం పోలీసులు అకస్మిక దాడి చేశారు.

ఈ దాడిలో ముగ్గురు పేకాటరాయుళ్లను పట్టుకోగా ఒకరు పరారయ్యారు. పట్టుకున్న నిందితుల నుండి రూ.1860/- తో పాటు 52 పేకముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని స్థానిక ఎస్సై సురేష్ తెలిపారు.

నిందితుల వివరాలిలా ఉన్నాయి. చుంచు రత్నాకర్, దుర్గం భీమలింగు, ఆవునూరి శంకరయ్య లను పోలీసులు అదుపులోకి తీసుకోగా పరారైన నిందితుడు కాంద్రపు తిరుపతిగా గుర్తించారు. ఈ దాడిలో ఎస్సై తో పాటు పీసీ లు సత్యనారాయణ, ప్రేమ్ కుమార్ లు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డిని పరామర్శించిన విట్టల్ రెడ్డి

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే 27)**

తాండూర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి గారి మాతృమూర్తి నర్సమ్మ గత కొంతకాలంగా అనరోగ్యంతో భాదపడుతూ సోమవారం వారి ఇంట్లో తుది శ్వాస విడిచారు. మరణ వార్త వినగానే హుటాహుటీన వారి ఇంటికి చేరుకుని నర్సమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి వీరితో పాటు పట్లోళ్ల నర్సిములు,వెంకట్ రెడ్డి సంతాపం తెలిపారు.







## వివాహ విందులో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి



**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే 27)**

నారాయణపేట జిల్లా కోస్గిలో శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్ లో జరిగిన రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు వెంకటేష్ గౌడ్ -ప్రీతి ను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి శ్రీశైలం రెడ్డి ఇట్టి శుభకార్యంలో బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,రవీందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మారేపల్లి వెంకట్ రెడ్డి, పాండురంగారెడ్డి, తూర్పులింగారెడ్డి,చందు ముదిరాజ్,నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,ఇంతియాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతకు మాతృ వియోగం



- మండల పాటి అధ్యక్షునికి మాతృ వియోగం
- డిసిసిబి మాజి చైర్మన్ సతీమణి అకాల మరణం

జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే 27)

బిఆర్ఎస్ నాయకుల ఇంట విషాదం నెలకొంది.ఉమ్మడి జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ సాయిరెడ్డి సతీమణి, తాండూరు మండల మాజీ వైస్ ఎంపీపీ అత్త,బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు వీరేంధర్ రెడ్డి,వెంకట్రాంరెడ్డి ల తల్లి సిరిగిరిపేట నర్సమ్మ కన్ను మూశారు.

గత కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడుతున్న ఆమె సోమవారం తాండూరులోని పెద్ద కుమారుడు వీరేంధర్ రెడ్డి ఇంట్లో తుది శ్వాస విడిచారు.దింతో వారింట్లో విషాదం నేలకొండి.ఆమె బౌతికకాయాన్ని కోటబాస్పల్లి గ్రామంలోని వారి నివాసానికి తారలించారు.ప్రజలు కడసారి నర్సమ్మను చూసేందుకు ఏర్పాట్లు చేశారు.మంగళవారం స్వగ్రామం కోటబాస్పల్లిలో ఉదయం 11-30 లకు వారి వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు వీరేంధర్ రెడ్డి తేలిపారు.మరోవైపు బిఆర్ఎస్ నేత ఇంట్లో నేలకొన్న విషాదంపై బిఆర్ఎస్ పార్టీ నేతలతో పాటు ఇతర పార్టీలకు చెంధిన నేతలు, నాయకులు కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.

## భద్రాచలంలోమాడవీధుల పేరును శ్రీరామ మాడవీధులుగా నామకరణం చేయండి ముఖ్యమంత్రికి భక్తులు, స్థానిక ప్రజల విజ్ఞప్తి.




**జనసముద్రం న్యూస్ మే 26**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

దివ్య క్షేత్రం భద్రాద్రి రామాలయం అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో రాజ వీధి మరియు ఇతర వీధులను అభివృద్ధి పరుస్తున్నట్లు తెలుస్తున్నది. భద్రాచలం రామాలయం నిర్మాత భక్త రామదాసు గారిని అప్పటి నైజాం ప్రభుత్వం సుమారు 12 ఏళ్ళు కారాగారంలో బంధించిన విషయం జగద్ విధితమే భక్త రామదాసు గారిని జైలు నుండి విడిపించు నిమిత్తం రామోజీ, లక్ష్మోజి పేర్లతో సాక్షాత్తు రామలక్ష్మణులు నైజాం నవాబుకు6 ఆరు లక్షల రూపాయలు విలువ చేసే బంగారు నాణేలు చెల్లించి భక్త రామదాసు గారిని బందిఖానా నుండి విడిపించిన సంగతి చరిత్ర మనకు తెలియజేస్తున్నది.

శ్రీరామ పట్టాభిషేకం ముద్రతో ఉన్న బంగారు నాణేలు శ్రీరామ మాడలుగా ప్రసిద్ధి చెందాయి. ఈ శ్రీరామమాడలనే భక్త రామదాసు గారి విడుదల నిమిత్తంనైజాం నవాబుకు చెల్లించడం జరిగింది.

నేటికీ భద్రాచలం రామాలయంలో ఉన్న శ్రీరామ మాడలనుభక్తులు దర్శించి పరమానంద భరితులవుతారు. అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీరామ మాడలకు గుర్తింపుగా రామాలయం నలువైపులా ఉన్న వీధులకు శ్రీరామ మాడవీధులు అని నామకరణం చేయవలసినదిగా స్థానిక ప్రజలు, శ్రీరామ భక్తులు కోరుతున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram